RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 2 | సంచిక : 318 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శనివారం, జూన్, 7, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 2 | ISSUE NO : 318 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Saturday, June,7,2025 | PAGES : 8 RS : 4 /- |

## యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి బోర్డు ఆధ్వర్యంలో

# విద్యా సంస్థల అభివృద్ధి...

## టీటీడీ తరహాలో వైటిడిఎ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి







**ఆలేరు, జూన్ 06, (తెలంగాణ దిశ):** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టుగానే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీతో పాటు విద్యా సంస్థలను యూనివర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో టీటీడీ ఏ విధంగా సేవలు అందిస్తుందో అదే తరహాలో తెలంగాణలో యాదగిరిగుట్ట రాణించాలన్న ఉద్దేశంతో 'యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి బోర్డు' ద్వారా విశిష్ట సేవలు అందించేలా తీర్చిదిద్దుతామని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని తిరుమలాపురంలో 'ప్రజాపాలన - ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణంతో పాటు మొత్తంగా రూ. 1,051.45 కోట్ల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బోర్డు (వైటిడిఎ) ఆధ్వర్యంలో విద్యా సంస్థలను యూనివర్సిటీ స్థాయికి అభివృద్ధి చేయడమే కాకుండా దాన్ని దేశంలోనే ఒక గొప్ప యూనివర్సిటీగా గుర్తింపు తెస్తామన్నారు. టీటీడీ నిర్వహిస్తున్న తరహాలో గోశాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సేవలను వైటీడీఏ ఆధ్వర్యంలో విశిష్ట సేవలను అందించే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. యాదగిరిగుట్టపై భక్తులు నిద్రించాలన్న సంప్రదాయాన్ని పునరుద్ధరించడమే కాకుండా తరతరాలుగా పిలుచుకున్న యాదగిరిగుట్ట పేరును తిరిగిపెట్టుకున్నామన్నారు. 60 కేజీల బంగారంతో స్వామి వారి విమాన స్వర్ణ గోపురం నిర్మాణం పూర్తి చేసుకున్నామన్నారు. ఆలేరు ప్రజల చిరకాల వాంఛ గంధమల్ల ప్రాజెక్టును గత ప్రభుత్వంలో పూర్తి చేయలేదని, గత పదేండ్లలో నల్గొండలో ఏ ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదన్నారు. ఆలేరుకు తాగునీరు, సాగునీరు ఇవ్వలేదని, గత పదేండ్లు గంధమల్ల ప్రాజెక్టును పడావు పెడితే, ఇప్పుడు గ్రామాలు ముంపునకు గురికాకుండా దాన్ని చేపడుతున్నామన్నారు. గంధమల్లకు ఎక్కడి నుంచి నీరివ్వాలో తెలుసునని అన్నారు. గోదావరి జలాలతో మూసీ నదిని ప్రక్షాళన చేస్తామంటే కొందరు అడ్డం పడుతున్నారని అన్నారు. ఆరు నూరైనా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని గతంలో చెప్పడం జరిగిందని, చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కేబినేట్ సమావేశంలో విస్తృతంగా చర్చించామన్నారు. సమస్యలను కొలిక్కి తెచ్చామని చెప్పారు. ఈ విషయంలో ఉద్యోగులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని, గత పదేండ్లలో ఏనాడైనామొదటి తారీఖున జీతాలు పడ్డాయా, ఆనాడు జీతాలు చెల్లించలేని వారు ఈ రోజు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,దామోదర రాజనర్సింహా, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య యాదవ్ తో పాటు స్థానిక లోక్‌సభ సభ్యులు, ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ఆలేరు నియోజకవర్గంమహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద 54.70కోట్ల రూపాయల చెక్కును ఈ సందర్భంగా మహిళా సంఘాల ప్రతినిధులకు అందించారు. పలువురు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకుముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన నిర్వహించారు. రూ. 574.56 కోట్లతో గంధమల్ల రిజర్వాయర్, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, రూ.183 కోట్లతో మెడికల్ కాలేజీ భవనం, రూ.25.50 కోట్లతో యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని మంచినీరు, డ్రైనేజీ, సీసీ, బీటీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా రూ.7.50 కోట్లతో కొలనుపాక గ్రామంలో హైలెవెల్ బ్రిడ్జి, రూ.6 కోట్లతో కాల్వపల్లి గ్రామంలో హైలెవెల్ బ్రిడ్జి, రూ.8.25 కోట్లతో మోటకొండూరు మండలంలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతో పాటురూ.22.75 కోట్లతో దాతర్‌పల్లె గ్రామంలో 20 వేల మెట్రిక్ సామర్థ్యం గల గోడౌన్లు,రూ. 21.14 కోట్లతో ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్ బీటీ రోడ్లు, రూ.2.75 కోట్లతో ఆలేరు మార్కెట్ కమిటీలో 2500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.





## జీ-7 సమ్మిట్ కు ప్రధాని మోడీకి ఆహ్వానం..




**న్యూఢిల్లీ,జూన్, 06:**కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు జరగనున్న జీ7 సమ్మిట్ కు భారతదేశానికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి కెనడా ప్రధాని మార్క్ కార్నే ఫోన్ చేసి సదస్సులో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ విషయాన్ని మోడీ అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. కార్నేతో ఫోన్‌లో మాట్లాడటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన అతడ్ని అభినందించినట్లు ప్రధానిమోడీ వెల్లడించారు. అయితే, భారత్-కెనడా శక్తిమంతమైన ప్రజాస్వామ్య దేశాలని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మార్క్ కార్నేతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని పేర్కొన్నారు. 51వ జీ-7 సదస్సుకు కెనడా ఆతిథ్యం ఇస్తుంది. జీ7 దేశాల్లో భారత్ లేన్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని మోడీ ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పలుమార్లు పాల్గొన్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తో పాటు ఆఫ్రికా, దక్షిణ అమెరికాతో పాటు పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు సైతం పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ కూడా పాల్గొని తన గళాన్ని గట్టిగా వినిపించారు.

## ఇరిగేషన్ శాఖ అంటే జేబులు నింపుకోవడంకాదు

### - మంత్రి ఉత్తమ్‌కుమార్



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** ఇరిగేషన్ శాఖ అంటే జేబులో నింపుకోవడం కాదని, గత ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదని, ఎస్ ఎల్ బీసీ ప్రాజెక్టు, డిండి, మూసీ, కృష్ణ లెఫ్ట్ కెనాల్ పనులు అలాగే ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రతి ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని హామీ ఇచ్చారు. భూనాదిగాని, పిల్లాయపల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువలను పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రతి రైతు మూసీ సుందరీకీకరణకు మద్దతు పలకాలన్నారు. దశాబ్ద కాలంగా గత ప్రభుత్వం ఊరించిన గంధమల్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసిందన్నారు. ఏ రైతుకు ఇబ్బంది కలగకుండా 1.4 టీఎంసీలతో 60 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకోవడం పట్ల మాజీ మంత్రి హరీష్ రావుకు నచ్చడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసిన గంధమల్ల రిజర్వాయర్ ను నీటితో నింపుతామ న్నారు.

డిండి ప్రాజెక్టుకు గత ప్రభుత్వం కనీసం నీటి సోర్స్ గుర్తించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ 1800 కోట్లతో పనులు మొదలు పెట్టామన్నారు. ఎస్ఎల్బీసీలో దురదృష్టవశాత్తు ఒక ప్రమాదం జరిగిందని, జరగడం బాధాకరమన్నారు. ప్రపంచంలో అత్యాధునిక టెక్నాలజీ వాడుతూ ఎస్ ఎల్ బి సి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎల్లంపల్లికి నీరు పెంచుతామని, గంధమల్ల కు నీటిని తీసుకువస్తావని చెప్పారు. రాష్ట్ర చరిత్రలోనే ఒక రోజు వెయ్యి కోట్లకు పైగా పనులను శంకుస్థాపన చేసుకోవడం గర్వకార ణం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 80% జనాభాకు సన్నబియ్యం అందిం చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. 13 వేల కోట్లు ఖర్చుపెట్టి ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం అందిస్తున్నామన్నారు.

## చంపేస్తామంటూ ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు బెదిరింపులు..!



**న్యూఢిల్లీ,జూన్, 06:**ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాను చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. దాంతో, అధికారులు అప్రమత్తమయ్యారు. ఆమె భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పొరుగున ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ నగర పోలీసు కంట్రోల్ రూమ్‌కు (పీసీఆర్) ఓ ఆగంతకుడు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడినట్లు ఓ అధికారి వెల్లడించారు.

## రాజన్న కోడెలపై రాజకీయం వద్దు : మంత్రి కొండా

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** దండుపాళ్యం బ్యాచ్‌లా ఇష్టారీతిలో పదేళ్లు రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుందని, కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి చెందుతుంటే విష పురుగులై అడ్డుపడుతున్నారని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బిఆర్ఎస్ నాయకులపై నిప్పులు చెరిగారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి కొండా సురేఖ ఓ ప్రకటన విడుదల చేశారు. రాజన్న కోడెలపై రాజకీయం చేయవద్దని,గడిచిన పదేళ్లలో వేములవాడ ఆలయానికి సంబంధించి ఏంచేశారని ఆమె ప్రశ్నించారు. ఘటనపై స్పందించి బాధ్యతా యుతంగా చర్యలు తీసుకున్నామని అయినా బురద రాజకీయాలు చేస్తూ బిఆర్ఎస్ నాయ కులు దిగజారుతున్నారని ఆమె మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం పై విమర్శలు చేసేముందు ప దేళ్ల దుర్మార్గ పాలనపై ఆత్మవిమర్శ చేసుకోవాలని ఆమె హితవుపలికారు. వేములవాడ రాజన్న ఆలయానికి కెసిఆర్ ఇచ్చినహామీల్లో ఒక్క పైసాకూడా ఇవ్వలేదని మంత్రి గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విజయవం తంగా పుష్కరాలు నిర్వహించిందని, 30 లక్షల మంది భక్తులు పుష్కరాలకు వచ్చినా ఎటువంటి ఇబ్బందులు కలగలేదని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.



# మహిళా హత్య కేసును ఒక్కరోజులో ఛేదించిన పోలీసులు

## - హంతకుడిని పట్టించిన డాగ్ స్క్వాడ్, సిసి ఫుటేజ్




**కుత్బుల్లాపూర్, జూన్ 06, (తెలంగాణ దిశ) :**భౌరంపేట్ రెడ్డి ల్యాబ్స్ గోడ వద్ద సూట్ కేస్ లో దొరికిన మహిళ మృతదేహం కేసులో పోలీసులు ఛాలెంజ్ గా తీసుకొని ఒక్క రోజులోనే హంతకుడిని పట్టుకున్నారు. అందుకు సిసి ఫుటేజీలు, డాగ్ స్క్వాడ్లు ఉపయోగపడ్డాయి. ఈ కేసు విషయమై శుక్రవారం బాలనగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. సురేష్ కుమార్ ఐపిఎస్ షాపూర్ నగర్ లోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.... నేపాల్ దేశానికి చెందిన తారా బెహరా(33), విజయ్ తోఫా (30) పక్క పక్క ఊరివాళ్లు. తారా బెహరాకు ఇంతకుముందే పెళ్లయింది .ఆమెకు భర్త, ఇద్దరు సంతానం కూడా ఉన్నారు. కొన్ని మనస్పర్థల కారణంగా ఆమె భర్తకు దూరంగా ఉంటుంది. దీంతో విజయ్ కి తోఫా తో పరిచయం ఏర్పడింది. అది శారీరక సంబంధానికి దారితీసింది. దీంతో ఇరువురు అక్కడి నుండి హైదరాబాద్ జూబ్లీహిల్స్ కు ఏప్రిల్ 15న వచ్చారు. అక్కడ విజయ్ తోఫా తల్లిదండ్రులు, కుటుంబం నివసిస్తుంది. అనంతరం ఇరువురు భౌరంపేట ఇందిరమ్మ కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకొని నివసిస్తున్నారు. విజయ్ తోఫా బాచుపల్లిలో కెఆర్ ఫాస్ట్ ఫుడ్ స్టాల్ లో చెఫ్ గా పని చేస్తున్నాడు. అయితే వీరు ఇరువురి సహజీవనం కారణంగా తారా బెహరా గర్భం దాల్చింది. గర్భం తీసేసుకుంటానంటూ తార బెహరా, ఉంచమంటూ విజయ్ పరస్పరం కొద్ది రోజులపాటు గొడవలు పడుతున్నారు. దీంతో ఈనెల 23న ఉదయం ఐదు గంటలకు ఇదే విషయమై ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. దీంతో తీవ్ర ఆవేశానికి లోనైనా విజయ్ తోఫా తారా బెహరాను ఇంట్లోనే నైలాన్ తాడుతో ఉరివేసి చంపేశాడు. అనంతరం బాచుపల్లి లోని ఒక దుకాణంలో పెద్ద సూట్ కేస్ బ్యాగును కొనుగోలు చేసి ఇంటికి తీసుకువచ్చాడు. అనంతరం తార బెహరా మృతదేహాన్ని సూట్ కేసులో కుక్కి తలపై ఎత్తుకొని విజయదుర్గా ఓనర్స్ అసోసియేషన్ కాలనీలోని స్థానిక రెడ్డి ల్యాబ్స్ వద్ద నిర్మానుష ప్రాంతంలో పడేసి వెళ్లిపోయాడు. అయితే నిందితుడు బాచుపల్లి లో సూట్ కేసు కొనుగోలు చేసిన అనంతరం రాపిడో ద్విచక్ర వాహనాన్ని బుక్ చేసుకుని ఇందిరమ్మ కాలనీకి వచ్చాడు. సూట్ కేసులో మహిళ మృతదేహం వెలుగు చూసిన వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. వారికి కుళ్ళిన మృతదేహం మాత్రమే కనిపించింది. అయితే మృతురాలి ఒంటిపై దుస్తులు ఆధారంగా ఆమె ఉత్తరాది మహిళ అయి ఉండవచ్చునని పోలీసులు భావించారు. మృతదేహం కనిపించిన చుట్టుపక్కల ప్రాంతాల సిసి ఫుటేజిల అన్నింటిని పోలీసులు శోధించడం ప్రారంభించారు. అలాగే డాగ్ స్క్వాడ్ ను పిలిపించి ఆధారాల కోసం ప్రయత్నించగా అవి ఇందిరమ్మ కాలనీ వైపుగా పరుగులు తీయడంతో పోలీసులకు హంతకుడు ఆ కాలనీలోనే ఉండవచ్చునని భావించారు. అంతే కాకుండా మృత దేహాన్ని పెద్ద సూట్ కేసులో లభించిన కారణంగా ఆ సూట్ కేస్ లు అమ్మేవారు ఎవరెవరున్నారో పక్క కాలనీలలో పోలీసులు శోధించారు. కెపిహెచ్ బి , మియాపూర్, బాచుపల్లి లోని షాపులలో విచారించగా బాచుపల్లి లోని ఒక షాపులో నిందితుడు టూర్ లలో ఉపయోగించే పెద్ద సూట్ కేసును కొనుగోలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. అక్కడినుండి సిసి ఫుటేజ్ తీసుకొని ఇందిరమ్మ కాలనీకి వచ్చి పోయే వాహనాల సిసి ఫుటేజ్ ను పరిశీలించారు. దీంతో నిందితుడు సూట్ కేస్ కొనుగోలు చేసిన అనంతరం రాపిడో ద్విచక్ర వాహనాన్ని బుక్ చేసుకొని ఇందిరమ్మ కాలనీలో దిగినట్లు పోలీసులు నిర్ధారించుకున్నారు. అయితే గత నెల 26న నిందితుడు తానుంటున్న ఇల్లు ఖాళీ చేసి పారిపోయాడు. నిందితుడి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. పలు విధాలుగా నిందితుడి కదలికలను ట్రాక్ చేసిన పోలీసులు ఈ నెల 5న రాత్రి 11 గంటల ప్రాంతంలో విజయ్ తోపా ను అరెస్టు చేశారు. సంఘటనలో మరణించిన తారా బెహరా సెల్ ఫోను, నిందితుడు విజయ్ తోఫా మొబైల్ ఫోను, నైలాన్ దారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం నిందితుడిని కోర్టులో హాజరు పరిచారు. ఈ మేరకు బాచుపల్లి పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రాధాన్యత క్రమంలో మౌళిక వసతుల కల్పనకు కృషి




**కుత్బుల్లాపూర్, జూన్ 06, (తెలంగాణ దిశ) :**జీడిమెట్ల డివిజన్ రుక్మిణీ ఎస్టేట్స్ నందు సుమారు రూ. 41.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడిమెట్ల డివిజన్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రా రెడ్డి, రుక్మిణి ఎస్టేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శేఖర్, కాలనీ వాసులు నర్సింహులు, శంకర్ రెడ్డి, శివ కుమార్, స్వామి, నవీన్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి మురళీ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, యేసు, ఆటో బలరాం, నదీమ్ రాయ్, కుంట వేణు, నారాయణ, కాలే గణేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, బాల మల్లేష్, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, ఇందిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూల్చి వేయడం కాదు..., కేసులు నమోదు చేసి జైలుకు పంపాలి : సిపిఐ




**కుత్బుల్లాపూర్, జూన్ 06, (తెలంగాణ దిశ) :**ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలను కుల్చివేయడం కాదు... అక్రమ నిర్మాణ దారులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. గురువారం ఈ మేరకు మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ (ఆర్ఐ) కరీముల్లాకి సిపిఐ నేతలతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారంలోని సర్వే నెంబర్ 326, 307లలో గత కొంత కాలంగా ఆగిన కబ్జాలు నిర్మాణాలు, మళ్ళీ వారం రోజుల నుండి ఎలాంటి భయం లేకుండా పగలు, రాత్రి కూడా నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. రెవెన్యూ అధికారులు పదుల సంఖ్యలో ఉన్న అక్రమ నిర్మాణాలలో ఒకటి, అర నిర్మాణాలు కూల్చి వేసి చేతులు దులుపు కోవడం సరికాదని అన్నారు. కూల్చివేతలను తెలివిగా అడ్డుకుంటున్న వారిని అరెస్టు చేసి శిక్షించాలని ఆయన కోరారు. అక్రమ నిర్మాణాలను కూల్చి వేయకపోతే స్వయంగా ప్రజలను కూడ తీసుకొని గుడిసెలు వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్, నాయకులు నర్సింహా రెడ్డి, రవి, సుంకిరెడ్డి, సామెల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ హరిహర శివ నరసింహ దేవాలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట

## - ముఖ్యఅతిథిగా హాజరైన టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్







**కాప్రా, జూన్ 06, (తెలంగాణ దిశ) :**కాప్రా డివిజన్ తిరుమల శివపురి కాలనీలోని శ్రీ హరిహర శివ నరసింహ దేవాలయంలో విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం శ్రీ లక్ష్మీ గణపతి శివ నారసింహ పంచాయతన, ఆంజనేయ ధ్వజ శిఖరమూర్తి యంత్ర త్రయాహ్నిక ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రాణ ప్రతిష్టా కార్యక్రమంలో భాగంగా శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి పీఠాధీశ్వరులు పరమహంస పరివ్రాజకులు అనంత శ్రీ విభూషిత జగద్గురు శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ విద్యాశంకరభారతీ స్వామి వారి కరకమలములచే సతన్యాస, ధాతున్యాస, రత్నన్యాస, మూర్తి యంత్ర ప్రతిష్ఠ, శిఖర, ధ్వజి, మూర్తి ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవం, దిక్ బలి, ఈశాన్య క్షేత్ర పాలక బలి, పూర్ణాహుతి, కుంభాభిషేకం, కళశోధక మార్జన మహదాశీర్వాదం, శయ్య, పుష్ప, ఫలాధివాసము, మూలమంత్ర హవనం, హారతి, మంత్రపుష్పం మహాస్నపనం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిలకు కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి, ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, ఏఎస్ రావునగర్ సీనియర్ నాయకులు అజీజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణ యాదవ్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్, అధ్యక్షులు ఎ. చంద్రశేఖర్ రావు, ధర్మకర్తలు టి. శివ కుమార్ గౌడ్, ఆర్. రేవంత్, ఆలయ కమిటీ సభ్యులు బి. సురేష్, బి. సుజిత్ రెడ్డి, వై. సుమన్, బి. రమేష్, ఎం. రామ్ గోపాల్ రెడ్డి, బి. గిల్ బర్ట్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో బేషరతుగా చర్చలు జరపాలి

## - ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి





**కాప్రా, జూన్ 06, (తెలంగాణ దిశ) :**కేంద్ర ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో బేషరతుగా చర్చలు జరపాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కాప్రా కమలానగర్ లోని సిపిఐ కార్యాలయం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో జరిగినఅఖిలపక్ష పార్టీల సమావేశానికి హరివర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదివాసీల హననం ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో బేషరతుగా చర్చలు జరపాలని కోరారు. ఈ నెల 14వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరగబోయే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకురాలు అనురాధ, ఐఎఫ్ టీయు శివబాబు, సిపిఎం జిల్లా సెక్రటరీ సత్యం, రవి, శంకర్, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ వి.ప్రవీణ్ కుమార్, పిడిఎం చంద్రమౌళి, పిఒడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, ఇఫ్టూ షేక్ షావలి, బిఎల్ఎఫ్, బి ఎన్ ఆర్ కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామెర్ల ఐలయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. దామోదర్ రెడ్డి, శంకర్ రావు, తోటపల్లి శంకర్, గద్దర్ అభిమాన సంఘాల అధ్యక్షులు సీఎల్. యాదగిరి, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి, సిపిఎం జిల్లా కార్మిక సభ్యులు కోమటి రవి, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

## - ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి - సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవ రెడ్డి






**కాప్రా, జూన్ 6, (తెలంగాణ దిశ) :**వన్ డే వన్ వార్డు కార్యక్రమంలో భాగంగా దోమల నిర్మూలన కోసం ఈనెల 25వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవరెడ్డి సూచించారు. శుక్రవారం చర్లపల్లి డివిజన్ వివన్ రెడ్డి నగర్ కాలనీలో దోమల నివారణ కార్యాచరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎంటమాలజీ విభాగాల కార్మికులకు పలు సూచనలు చేసారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దోమల నిర్మూలన మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ నూతన కార్యాచరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి బండారి లక్ష్మా రెడ్డి, మాధవ రెడ్డి, బొంతు శ్రీదేవి, ఎంటమాలజీ ఏఈ డి. రమేష్ లు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా వియన్ రెడ్డి నగర్ లోని పలు ఇండ్లలో నీటి నిల్వలను పరిశీలించి సేకరించిన లార్వా పై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. లార్వా ద్వారా అభివృద్ధి చెందే దోమ వల్ల డెంగ్యూ, మలేరియా వ్యాపిస్తాయని, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ సూపర్ వైజర్లు నరేందర్ రెడ్డి, పరమేష్, కనక రాజు, నరసింహ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్, బాల్ నరసింహ, క్రాంతి, నీరజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూ. 11 లక్షలతో కాప్రా ఈద్గా ఫ్లోరింగ్ పనులు పూర్తి

## -ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, జూన్ 06, (తెలంగాణ దిశ) :**కాప్రా డివిజన్ పరిధిలోని ఈద్గా రూ. 11 లక్షల నిధులతో ఫ్లోరింగ్ పనులను పూర్తి కావడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. బక్రీద్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమ శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్, జూన్ 06, (తెలంగాణ దిశ) :**సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ లోని శ్రీ విజయ దుర్గాదేవి సమేత బంగారు మైసమ్మ దేవాలయ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆవిష్కరించారు. తొలుత పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్రహ్మోత్సవాలకు అహ్వానిస్తూ ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటస్వామి, సెక్రెటరీ యాదగిరి, సభ్యులు శ్రీనివాస్, సత్యనారాయణ, శివ, బాలస్వామి, దొరబాబు, కుమార్, సూరి, వినోద్, మహేష్, శేఖర్, ప్రేమ్ కుమార్, దేముడు, రాము, జ్ఞానేశ్వర్, శోభన్, రవీందర్, రవి, రాము మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## హిందుత్వ భావజాల విస్తరణే ప్రధాన లక్ష్యం

ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. ఇప్పుడు తెలంగాణలో విస్తరించడమే టార్గెట్ గా పెట్టుకుంది. ప్రతి గ్రామంలో శాఖ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. సంఘ్ ఏర్పడి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. ఇటీవలే బెంగళూరులో జరిగిన అఖిల భారతీయ ప్రతినిధి సభలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఏం చేయబోతున్నారు? ఎలా విస్తరణకు ప్లాన్ చేశారన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. 1925 సెప్టెంబర్ 27న నాగ్ పూర్ లో ఏర్పాటైంది. ఈ సెప్టెంబర్ 27 వస్తే వందేళ్లు. అంటే శతాబ్ది ఉత్సవాలు ఓ రేంజ్ లో ఉండేలా ప్లాన్ ప్రిపేర్ చేసింది. అంతే కాదు.. విస్తరణ కూడా ఎవరూ ఊహించని వేగంతో చేయాలనుకుంటోంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఈ మాస్టర్ ప్లాన్ అమలు చేయబోతోంది. ఇప్పుడు రాబోయే విజయదశమి రోజున చరిత్ర తిరగరాయాలని ఆర్ఎస్ఎస్ అనుకుంటోంది. తమిళనాడు మొదలుకుని కశ్మీర్ దాకా పథసంచలన్, శోభాయాత్రలు, ఘోష్ ఇవన్నీ చేయబోతున్నారు. ఈ ఏడాది దసరా నుంచి 2026 దసరా మధ్యలో శతాబ్ది వేడుకల కోసం సంఘ్ వేసుకున్న ప్లాన్ ఓ రేంజ్‌లో ఉంది. 1925లో సంఘ్ ప్రారంభమైనప్పటి నుంచీ చాలా సమస్యలు, సవాళ్లను ఎదుర్కొంది. దేశవ్యాప్తంగా మొత్తం 51,570 స్థలాల్లో ఖీూా రోజువారీ శాఖలు 83,129 నడిచేదాకా వెళ్లాయి. నాలుగైదేళ్లుగా శాఖలు, పాల్గొంటున్నవారి సంఖ్య దేశవ్యాప్తంగా పెరిగినట్లు సంఘ్ అంటోంది. గతేడాదితో పోల్చితే 10 వేలకు పైగా కొత్త శాఖలు ప్రారంభమయ్యాయన్నారు తెలంగాణ ప్రాంత కార్యదర్శి కాచం రమేశ్. వీటితో పాటు 32,147 వీక్లీ శాఖలు, 12,091 నెలవారీ శాఖలు నడుస్తున్నాయని, మొత్తంగా అన్నీ కలిపి 1,27,367 శాఖాపరమైన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గ్రామీణ లేదా పట్టణ ప్రాంతాలలో 10 వేల జనాభా ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. ఆ లెక్కన శాఖలకు ప్లాన్ చేస్తున్నారు. వీటితో పాటే స్లమ్స్‌లో సేవాబస్తీల పేరిట సంఘ్ విస్తరణ ప్రయత్నం చేసుకుంటున్నారు. అంటే హిందూ సొసైటీలో ఏ వర్గాన్ని కూడా పక్కన పెట్టకుండా అందరినీ కవర్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. గతేడాది తెలంగాణలో విజయదశమి వేడుకల సందర్భంగా 161 ప్రదేశాలలో జరిగిన రూట్ మార్చ్‌లలో 50 వేల మందికి పైగా స్వయంసేవకులు పాల్గొన్నారు. ఇందులో 28 వేల మందికి పైగా స్వయం సేవక్స్ సంఘ యూనిఫామ్‌లో పాల్గొన్నారని తెలంగాణ ఆర్ఎస్ఎస్ శాఖ అంటోంది. ఈ సెప్టెంబర్ వస్తే ఆర్ఎస్ఎస్ ఏర్పడి వందేళ్లు అవుతుంది. మరి ఈ వందేళ్లలో సంఘ్ ఏం చేసింది? నేడు దేశంలో 1 కోటి మందికి పైగా స్వయంసేవకులు ఉన్నారని చెబుతున్న సంఘ్ పెద్దలు ఎలాంటి ఫ్యూచర్ టార్గెట్స్ పెట్టుకున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న సామాజిక సమస్యలపై సంఘ్ ప్లాన్స్ ఎలా ఉన్నాయి? తమ అనుబంధ సంస్థలకు పొలిటికల్ ప్లాట్ ఫామ్ గా ఆరెస్సెస్ శాఖలు ఉపయోగపడుతున్నాయారాజకీయ పార్టీలతో పోలిస్తే ఆర్ఎస్ఎస్ ప్రణాళిక భిన్నంగా ఉంటుంది. హిందుత్వ భావజాల విస్తరణే ప్రధాన లక్ష్యం అయినా సామాజిక అంశాలపై స్పందించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లడం సంఘ్ స్పెషాలిటీ. ఈ విషయంలో మరింత పదును పెట్టడం ద్వారా తెలంగాణ పల్లెల్లో జెండా ఎగరేయాలనేది ఆర్ఎస్ఎస్ తాజా ఆలోచన. కేవలం సంఘ్ భావజాల వ్యాప్తే కాదు.. ఇంకొన్ని లక్ష్యాలు కూడా ఇప్పటికే వారు పెట్టుకున్నారు. సామాజిక అంశాలైన ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, మొక్కల పెంపకం, జల సంరక్షణ కార్యక్రమాలు చేపట్టడం, కులాల మధ్య అంతరాల వల్ల హిందుత్వ భావజాలానికి ఇబ్బందిగా మారిందన్న ఉద్దేశంతో ఈ విషయంలో కూడా ఫోకస్ పెంచుతున్నారు. అంతే కాదు.. గ్రామ వికాస కార్యక్రమాల పేరుతో మద్యపానం తగ్గించడం, అక్షరాస్యత పెంపు, మహిళలను గౌరవించడం, వారికి ఆపద వస్తే రక్షణగా నిలబడడం, వలసల నివారణ, సేంద్రియ వ్యవసాయం, గోసంపద వృద్ధి, కుటుంబాల్లో మనస్పర్థలు తగ్గించేలా, వృద్ధులను ఆదరించేలా, పాశ్చాత్య సంస్కృతిపై ఆకర్షణ తగ్గించేలా చేయడం, సోషల్ మీడియా అనర్థాలపైనా కార్యక్రమాల నిర్వహణ ప్రధాన లక్ష్యంగా ఉంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా 5 అంశాలపై యూత్ కు ట్రైనింగ్ ఇవ్వాలనుకుంటున్నారు. అందులో సామాజిక సామరస్యం, కుటుంబం, పూర్వీకులు కుల దేవత గురించి స్మరించుకోవడం, పర్యావరణ పరిరక్షణ, మాతృభాషలో మాట్లాడటం, భారతీయ సాంప్రదాయ దుస్తులు వేసుకోవడం, సంస్కృతిని కాపాడడం, ప్రజల బాధ్యతల గురించి తెలిపేలా శిక్షణ ఉండబోతోంది. సంఘ్ వందేళ్ల ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఖీూా ఆలోచనలు, భావాలను సమాజం వద్దకు తీసుకెళ్లేలా వచ్చే నవంబర్–డిసెంబర్–జనవరి నెలల్లో దేశంలో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వెళ్లడానికి జన సంపర్క అభియాన్ కార్యక్రమం జరగబోతోంది. ఇందులో హిందూ సంస్థలకు భాగస్వామ్యం కల్పించి హిందుత్వాన్ని, ధర్మాన్ని సమాజంలోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తామంటున్నారు సంఘ్ పెద్దలు. గతేడాది సర్ సంఘచాలక్ మోహన్ భగవత్.. సంఘ్ కార్యకలాపాల విస్తరణ, ఏకీకరణ కోసం 2 ఏళ్లు కేటాయించే కార్యకర్తలను ఆహ్వానించారు. ఈ పిలుపుతో 2,453 మంది స్వయంసేవకులు తమ ఇళ్లు వదిలి పూర్తిస్థాయి సంఘ్ కార్యకలాపాల్లో పాల్గొన్నారు. అటు సంఘ్ కార్యకలాపాల్లో చేరే యువకుల సంఖ్య పెరుగుతోంది. ప్రతి ఏడాది, లక్షలాది మంది యూత్, ముఖ్యంగా 14–25 ఏళ్ల మధ్య వయసున్న వారే సంఘ్ లో చేరుతున్నారంటున్నారు. ఆర్ఎస్ఎస్ అంటే సామాజిక సేవలో ముందుంటుందన్న అభిప్రాయం ఉంది. వరదలు వచ్చినా, భూకంపాలు వచ్చినా, కొండ చరియలు విరిగిపడ్డా.. సమస్య ఏదైనా విపత్తుల్లో సహాయాలు చేస్తూ స్వయం సేవకులు కనిపిస్తుంటారు. ఇలాంటి సేవా కార్యక్రమాల పట్ల యువతలో ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. సమాజానికి సేవ అన్నది ఆర్ఎస్ఎస్ కార్యకలాపాల్లో ప్రధాన అంశం. ఇటీవల కుంభమేళలోనూ వచ్చిన వారికి కంటి పరీక్షలు చేయించడం, పర్యవరణ పరిరక్షణ కోసం ఏక్ థైలా ? ఏక్ థాలి ప్రచారం చేసింది సంఘ్. ప్లాస్టిక్ ప్లేట్లు, పాలిథిన్ బ్యాగుల వాడకం తగ్గించడానికి ప్రయత్నించింది. ఇవే కాదు.. సౌత్ నార్త్ విషయాల పైనా సంఘ్ రియాక్ట్ అయింది. ఇది రాజకీయంగా ప్రేరేపితమైన విషయమన్నది. అలాగే మాతృభాష విషయంలోనూ స్పష్టత ఇచ్చింది. మాతృ భాషను విద్యలోనే కాకుండా మన దైనందిన జీవితంలోని అన్ని అంశాలలో ఉపయోగించాలన్నది ఆర్ఎస్ఎస్ మాట. మాతృ భాషపై ఆర్ఎస్ఎస్ ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించింది. బహుళ భాషలు నేర్చుకుంటే ఉపయోగమని, కెరీర్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ అని నేర్చుకుంటే తప్పులేదన్నది. సో సంఘ్ మ్యాటర్ ఖుల్లం ఖుల్లాగా ఉంది.

# ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో నాలుగవ తరగతిలో ప్రవేశానికి విద్యార్థుల ఎంపిక

### - పోస్టర్ రిలీజ్ చేసిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, ఎండీ



**హైదరాబాద్, జూన్ 06, (తెలంగాణ దిశ)** :తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలలో 2025 –26 విద్యా సంవత్సరానికి గాను నాలుగవ తరగతిలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థిని విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన పోస్టర్ ను స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎండీ సోనిబాలదేవి లు శుక్రవారం విడుదల చేశారు. హకీంపేట్, కరీంనగర్, అదిలాబాద్ లలో ఉన్న క్రీడా పాఠశాలలకు మూడు అంచెలలో ఎంపిక విధానం ఉంటుందన్నారు. 16 జూన్ నుండి 19 జూన్ వరకు మండల స్థాయి ఎంపిక, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా స్థాయిలో 23 జూన్ నుండి 26 జూన్ వరకు, ఇందులో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో జూలై 1 నుండి జులై 5 వరకు ఎంపిక జరుగుతుందన్నారు. హకీంపేటలో బాలురకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు, కరీంనగర్ లో బాలురకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు, అదే విధంగా అదిలాబాద్ లో బాలురకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు మొత్తం 120 సీట్లకు ఈ ఎంపిక జరుగుతుందన్నారు. ఇందు కోసం30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్,6 ఐ 10 మీటర్ల షటిల్ రన్ మెడిసిన్ బాల్ త్రో వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, ఎత్తు, బరువు మొత్తం తొమ్మిది విభాగాల్లో 27 మార్కులకు గాను ఫిజికల్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. వయస్సు ధృవీకరణ, బోన్ అబ్ నార్మలిటిస్ లో మెడికల్ పరీక్షలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ ఒకటి 2016 నుంచి 30 ఆగస్టు 2017 మధ్యన జన్మించి 8 నుండి 9 సంవత్సరాలు వయసు కలిగినవారు ఈ పోటీలకు అర్హులని వారు తెలిపారు. ఈనెల ఏడవ తేదీ నుంచి ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు మొబైల్ నుంచి కానీ, లేదా యుఆర్ఎల్% ఙఙఙ.స్త్రంర్.వశ్రీఖఅస్త్రుఖఱ.స్త్రశీజ.ఱఅ% లో తమ వివరాలు నమోదు చేసుకోవచ్చునని వారు తెలిపారు. అదే విధంగా ఈ ప్రవేశాలకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఒక ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ ను కూడా రూపొందించి విద్యార్థినీ విద్యార్థులకు అందుబాటులో ఉంచినట్లు వారు తెలిపారు. మరింత సమాచారం కోసం పరీక్షలు నిర్వహించే తేదీ, ప్రదేశం ఇతర వివరాలకు సంబంధిత జిల్లా క్రీడా, యువజన శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు తెలంగాణ క్రీడా పాఠశాలల డైరెక్టర్ ఎ. సోనీ బాలాదేవి ఒక ప్రకటనలో కోరారు. ఈ ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకంగా ఉండే విధంగా అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామని చైర్మన్ శివసేన రెడ్డి తెలిపారు. రేపటినుండి విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# ముగిసిన స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ కోచింగ్ క్యాంప్స్

### - సమ్మర్ కోచింగ్ క్యాంప్స్ కు విశేష స్పందన
### - క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి








హైద్రాబాద్, జూన్ 06, (తెలంగాణ దిశ) : తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వేసవి గత నెల 40 రోజుల నుండి ఘనంగా నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు విజయవంతంగా ముగిసాయి. 33 జిల్లాల తో పాటు హైదరాబాద్ నగర కేంద్రంలోని స్పోర్ట్స్ స్టేడియంలో ముమ్మరంగా ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు కొనసాగాయి. స్టేడియంలో జరిగిన ముగింపు ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ. జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోనీ బాలాదేవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాలు గతంలో కన్నా రెట్టింపు ఉత్సాహంతో విజయవంతంగా కొనసాగడం అభినందనీయమని అన్నారు. దసరా సెలవుల్లో కూడా వింటర్ కోచింగ్ క్యాంప్స్ నిర్వహించేందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేయాలని ఆయన సూచించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె. శివసేనారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు గతంలో కన్నా రెట్టింపు సంఖ్యలో పాల్గొన్నారని, ఈ శిబిరాల్లో పాల్గొన్న చురుకైన విద్యార్థులను భావి ఛాంపియన్లుగా తీర్చినందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ పకడ్బందీ ప్రణాళికతో కృషి చేస్తుందని తెలిపారు. మరిన్ని వినూత్న కార్యక్రమాలకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ శ్రీకారం చుడుతుందని ఆయన తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోని బాలాదేవి మాట్లాడుతూ స్పోర్ట్స్ అథారిటీ కోచ్ లు సిబ్బంది అందరి సహకారంతో స్పోర్ట్స్ థర్టీ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్, అనిత, సుజాత పద్మావతి స్పోర్ట్స్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ మమత స్పెషల్ ఆఫీసర్ స్పోర్ట్స్ భాష, ఇంజనీర్ అశోక్ కుమార్ వివిధ స్టేడియాల కోచులు, అడ్మినిస్ట్రేటర్లు




మినిస్ట్రియల్ సిబ్బంది నాలుగవ తరగతి సిబ్బంది హాజరయ్యారు. సరూర్ నగర్ స్టేడియంలో జరిగిన ముగింపు ఉత్సవాలకు మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్, సైక్లింగ్ విలో డ్రోమ్ లో జరిగిన ముగింపు ఉత్సవాలకు మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లి రాజీవ్ గాంధీనగర్ డ్రైనేజీ, బోర్ వెల్ పనులు ప్రారంభం






**కుత్బుల్లాపూర్, జూన్ 06, (తెలంగాణ దిశ)** :నిజాంపేట్ బాచుపల్లి రాజీవ్ గాంధీనగర్ ముస్లిం మైనారిటీ ఖబ్రస్తాన్ లో బోర్ వెల్, కాలనీలో డ్రైనేజీ పనులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఖబ్రస్తాన్ లో బోర్ వెల్ లేకపోవడంతో నీటి కోసం ఇబ్బంది పడుతున్నామని మైనారిటీలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా కాలనీలో డ్రైనేజీ సరిగా లేకపోవడంతో ఇబ్బందుల అవుతున్నాయని కాలనీ వాసులు నెల రోజుల క్రితం హన్మంత్ రెడ్డిని సంప్రదించారు. దీంతో ఆయన నిజాంపేట్ కమిషనర్ మహ్మద్ సాబీర్ అలీతో మాట్లాడి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా బోరెవెల్, డ్రైనేజీ పనులను మంజూరు చేయించారు. పనులను ప్రారంభించిన సందర్భంగా స్థానికులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నిజాంపేట్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోలన్ జీవన్ రెడ్డి, కోలన్ బాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయి రాజు, శ్రీనివాస్, సిద్దనోల్ల సంజీవరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల విష్ణు, సన్నీ, విజయ్, అలీ, ఫరీద్, మొహమ్మద్ మాజీబ్, మొహమ్మద్ షకీల్, సురేష్, భూమి రాజ్, ఎర్రోళ్ల యేసు, శంషుద్దీన్, పవన్, శివ, నిరంజన్, మూలాన, పరమేష్, టి. సన్నీ తదితరులు పాల్గొన్నారు.


# ఓపెన్ జిమ్ లతో శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత



**కుత్బుల్లాపూర్, జూన్ 06, (తెలంగాణ దిశ)** :జీడిమెట్ల డివిజన్ మహా నగర్ ఎస్టేట్స్ లో సుమారు రూ. 11 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్, పార్కును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు ఆటవిడుపుగా, పెద్దలకు శారీరక, మానసిక ప్రశాంతత చేకూర్చడంలో పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ లోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, పార్కులను అభివృద్ధి చేశామని అన్నారు. 2023 ఎన్నికల్లో చేసిన అభివృద్ధిని చూసి మీరందరూ గెలిపించిన ఎమ్మెల్యేగా రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రా రెడ్డి, మహా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నార్లకంటి కుమార్, ఉపాధ్యక్షులు బి. రవీందర్, పి .సురేష్, ప్రధాన కార్యదర్శి డి. వెంకట్ రెడ్డి, కోశాధికారి ఎస్.ధర్మయ్య, సంయుక్త కార్యదర్శి కె. కవి రాజ్, ఈశ్వర్, సలహాదారులు శ్రీనివాస్, నర్సింగ్ రావు, గణేష్, కార్యనిర్వాహక కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు ఘన స్వాగతం





**కాప్రా, జూన్ 06, (తెలంగాణ దిశ)** :కాప్రా డివిజన్ లోని శ్రీ హరిహర శివ నారసింహ దేవాలయంలో శుక్రవారం శిఖర, ధ్వజ, మూర్తి ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవానికి టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిధిగా హాజరైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానసిక ప్రశాంతతను చేకూరుస్తాయని అన్నారు. కాప్రా డివిజన్ పరిధిలోని తిరుమల శివపురి కాలనీలోని శ్రీ హరిహర శివ నరసింహ దేవాలయంలో విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి హాజరు కావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భక్తికి, త్యాగానికి, సహనానికి ప్రతీక 'బక్రీద్'

**కాప్రా, జూన్ 06, (తెలంగాణ దిశ)** :ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం



సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# ఓరల్ డెంటల్ హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన





**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 06, (తెలంగాణ దిశ) :** మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఓరల్ డెంటల్ హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది. జవహర్‌నగర్ ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలో 'ఉన్నత భారత్' కార్యక్రమం భాగంగా ప్రభుత్వ పథకాలను సాంకేతికంగా మెరుగు పరిచే లక్ష్యంతో పాటు పౌరుల మౌలిక ఆరోగ్య అవసరాలను తీర్చే ఉద్దేశంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమాగౌరీ ఆదేశాల మేరకు ఈ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ శిబిరాన్ని మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంటల్ సర్జన్ డాక్టర్ పి. వినోద్ అధ్యక్షతన నిర్వహించగా డాక్టర్ మృణాళిని నేతృత్వంలో ఆర్మీ డెంటల్ కళాశాల వైద్య నిపుణులతో పాటు ప్యారా మెడికల్ బృందం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 110 మంది రోగులు దంత మౌఖిక ఆరోగ్య సేవలను పొందారు. మల్కాజిగిరి డివిజన్ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శోభా మల్కాజిగిరి పీహెచ్ సీ సిబ్బంది పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు ఘన స్వాగతం





**కాప్రా, జూన్ 06, (తెలంగాణ దిశ) :**కాప్రా డివిజన్ లోని శ్రీ హరిహర శివ నారసింహ దేవాలయంలో శుక్రవారం శిఖర, ధ్వజ, మూర్తి ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవానికి టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిధిగా హాజరైన సందర్భంగా కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి, కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ ల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈసందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానసిక ప్రశాంతతను చేకూరుస్తాయని అన్నారు. కాప్రా డివిజన్ పరిధిలోని తిరుమల శివపురి కాలనీలోని శ్రీ హరిహర శివ నరసింహ దేవాలయంలో విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరు కావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా టిఎన్ఎస్ఎఫ్ నేత శివానంద్ జన్మదిన వేడుకలు





**ఏఎస్ రావునగర్, జూన్ 06, (తెలంగాణ దిశ):** తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్(టిఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం. శివానంద్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. టీడీపీ రాష్ట్ర నాయకులు గడ్డమీది రాములు యాదవ్, నీరుకొండ సతీష్ బాబు, జమ్మిగడ్డ బిజెఆర్ కాలనీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ రహీమ్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే శివానంద్ నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# టిక్‌టాక్ ఈజ్ బ్యాక్..

## ట్రంప్ హామీతో యాప్ సేవల పునరుద్ధరణకు శ్రీకారం





ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్ అగ్రరాజ్యం అమెరికాలో మూగబోయిన విషయం తెలిసిందే. జనబాహుల్యంలో విశేష ఆదరణ పొందిన ఈ షార్ట్ వీడియో యాప్‌ను నిషేధించేందుకు తీసుకొచ్చిన చట్టం ఆదివారం నుంచే అమల్లోకి రావడంతో తన సేవలను సంస్థ ఒకరోజు ముందే నిలిపివేసింది. ఈ విషయాన్ని స్వయంగా ఆ కంపెనీ మాతృసంస్థ బైట్‌డ్యాన్స్ శనివారం ప్రకటించింది. అయితే, ఈ ప్రకటన చేసిన కొద్దిసేపటికే టిక్‌టాక్ మరో ప్రకటన చేసింది. యూజర్లకు తిరిగి సేవలను పునరుద్ధరించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపింది. ఈ మేరకు 'యూఎస్‌లో టిక్‌టాక్ ఈజ్ బ్యాక్' అంటూ పోస్టు పెట్టింది. టిక్‌టాక్ సేవలకు సంబంధించి కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. టిక్‌టాక్ కంపెనీలో కనీసం 50 శాతం వాటా అమెరికా పెట్టుబడిదారుల చేతిలో ఉండేలా షరతులు విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా వాటి సేవలను పునరుద్ధరించనున్నట్లు ప్రకటించారు. తన ప్రమాణం తర్వాత ఈ ఆర్డర్ పై సంతకం చేయాలని యోచిస్తున్నట్టు తెలిపారు. అయితే, 50 శాతం షరతుకు అంగీకరించాలని సూచించారు. తాము తమ వ్యాపారాన్ని చైనాకు గానీ, ఇతరులకు గానీ అప్పగించాలని అనుకోవడం లేదన్నారు. ఇలా చేయడం ద్వారా తమ దేశ పౌరుల డేటా చైనాకు చేరుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనపై టిక్‌టాక్ స్పందించింది. అమెరికాలో తమ సేవలు పునరుద్ధరణపై ట్రంప్ నుంచి భరోసా లభించడంతో ధన్యవాదాలు తెలిపింది. ఈ మేరకు ఓ ట్వీట్ పెట్టింది. 'మా సర్వీస్ ప్రొవైడర్లతో కుదిరిన ఒప్పందం ప్రకారం.. అమెరికాలో తిరిగి టిక్‌టాక్ సేవలను పునరుద్ధరించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ విషయంలో కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నాం. మా సర్వీస్ ప్రొవైడర్లు ఎదుర్కొనే పెనాల్టీలపై ఆయన హామీ ఇచ్చారు. ఫలితంగా 17 కోట్ల మంది అమెరికన్లకు టిక్ టాక్ సేవలు అందుతాయి. 70 లక్షల చిన్న వ్యాపారాలు వృద్ధి చెందుతాయి. ఇది ఏకపక్ష సెన్సార్‌షిప్‌కు వ్యతిరేకంగా ట్రంప్ ఇచ్చిన బలమైన స్టాండ్. టిక్‌టాక్‌ను తిరిగి కొనసాగిస్తూ దీర్ఘ కాలిక పరిష్కారాల కోసం అధ్యక్షుడు ట్రంప్‌తో కలిసి పని చేస్తాం' అని తెలిపింది. మరో సందేశంలో 'అధ్యక్షుడు ట్రంప్ ప్రయత్నాల ఫలితంగా.. అమెరికాలో టిక్‌టాక్ ఈజ్ బ్యాక్' అని పేర్కొంది. 2017లో ప్రారంభమైన టిక్‌టాక్‌ను భారత్ సహా అనేక దేశాలు ఇప్పటికే నిషేధించారు. అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు కూడా దీని వినియోగం పై ఆంక్షలు విధించాయి. ఈ నేపథ్యంలో చైనా యాజమాన్యాన్ని వదులుకోకపోతే నిషేధం ఎదుర్కోవాల్సిందేనంటూ అమెరికా ప్రతినిధుల సంభ ఇటీవల ఒక బిల్లుకు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. అదేవిధంగా జనవరి 19 లోగా యూఎస్ టిక్‌టాక్‌ను విక్రయిస్తారా? లేదా నిషేధాన్ని ఎదుర్కొంటారా? ఏదో ఒకటి నిర్ణయించుకోవాలంటూ అమెరికా సుప్రీం కోర్టు బైట్‌డ్యాన్స్‌కు డెడ్‌లైన్ విధించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలోనే దేశంలో తన సేవలను నిలిపివేస్తున్నట్లు తాజాగా ఆ సంస్థ ప్రకటించింది. అయితే ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత టిక్‌టాక్ పునరుద్ధరణకు ప్రయత్నించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. ఈ క్రమంలో ట్రంప్‌నుంచి భరోసా లభించడంతో అమెరికాలో తమ సేవలు పునరుద్ధరణకు టిక్‌టాక్ శ్రీకారం చుట్టింది.


# నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఫోకస్..!

**వరంగల్,తెలంగాణ దిశ:** క్షేత్రస్థాయిలోని చాలా మంది ముఖ్య నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. కొంతమందికే అవకాశాలు దక్కగా? మరికొంత మంది నేతలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా భర్తీ చేయాలని కోరుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తైపోయింది. ఓవైపు సంక్షేమ పథకాలను పట్టాలెక్కించే పనిలో ఉంటూనే.. మరోవైపు రాజకీయంగానూ బలపడే అవకాశాలపై ఫోకస్ పెడుతూ వస్తోంది. బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలను కూడా చేర్చుకుంది. కట్ చేస్తే.. త్వరలోనే స్థానిక ఎన్నికల నగారా మోగనుంది. ఈ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో పాగా వేసి? గ్రౌండ్ లో మరింత బలపడాలని భావిస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పట్నుంచి? పార్టీలోని చాలా మంది నేతలు పదవులపై ఆశలు పెంచుకున్నారు. రేపు మాపు అంటూ భర్తీ ప్రకటనలు వస్తున్నప్పటికీ? ముహూర్తం మాత్రం ఖరారు కావటం లేదు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత? కొన్ని పదవులను భర్తీ చేశారు. అయితే ఇంకా చాలా కార్పొరేషన్లతో పాటు జిల్లా, నియోజకవర్గస్థాయిలో నామినేటెడ్ పదవులు ఉన్నాయి. అయితే పార్టీ కోసం పని చేసిన నేతలను గుర్తించి? పదవులను ఇవ్వాలని నేతలు కోరుతున్నారు. ఇదే విషయాన్ని పదే పదే అధినాయకత్వం దృష్టికి కూడా తీసుకెళ్తున్నారు. ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు.గతేడాది చివరల్లోనే పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ ను నియమించారు. ఆయన జిల్లాల్లో పర్యటనలు చేస్తున్నారు. పార్టీ బలోపేతం కోసం కీలక నిర్ణయాలు ఉంటాయని చెబుతున్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని పదే పదే స్పష్టం చేస్తున్నారు. కొత్త, పాత అనే తేడా లేకుండా? అందరూ కలిసి పని చేయాలని దిశానిర్దేశం చేస్తున్నారు. పని చేసిన వారికే గుర్తింపు ఉంటుందని చెప్పుకొస్తున్నారు.నామినేటెడ్ పదవులే కాదు? పార్టీ కార్యవర్గంలోనూ మార్పులు చేయనున్నారు. పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి? కొత్త నియామకాలను చేపట్టాలని టీపీసీసీ భావిస్తోంది. అయితే నామినేటెడ్ పదవులతో పాటే కార్యవర్గంలో కూడా మార్పులు చేసే విషయంపై అధినాయకత్వం ఆలోచిస్తున్నట్లు తెలిస్తోంది. ఇటీవలే మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్? ఈనెలాఖరా నాటికి నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని ఓ ప్రకటన కూడా చేశారు. అధినాయకత్వం గ్రీన్ సిగ్నల్ రాగానే?. ఈ ప్రక్రియ పట్టాలెక్కుతుందని చెప్పుకొచ్చారు.అటు ప్రభుత్వంలో ఇటు పార్టీలో పదవుల భర్తీ ఆలస్యం అవుతుండటంతో పార్టీలోని నేతలు పూర్తి నిరాశ నిస్పృహాలో ఉన్నారన్న టాక్ వినిపిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే ముందే..నామినేటెడ్ పోస్టుల భర్తీని పూర్తి చేయాలని నేతలు కోరుతున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో? రాష్ట్ర నాయకత్వం ఏం చేయబోతుందనేది ఆసక్తికరంగా మారింది.

ఒకవేళ టీపీసీసీ నిర్ణయం తీసుకున్నా? ఢిల్లీ నాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తుదా..? లేక మరికొన్ని రోజులు ఆపుతుందా..? అనే విషయంలో కూడా క్లారిటీ రావాల్సి ఉంటుంది.

# ఈ ప్రకృతి విడిది మనమూ బుక్ చేసుకోవచ్చు





పల్లెటూరి వాసన తెలియకుండా పెరిగిందామె! కానీ, ఇప్పుడు పల్లెదనాన్ని పరిచయం చేస్తూ ఆంత్రప్రెన్యూర్‌గా రాణిస్తున్నది. ప్రకృతి ఆరాధకుడైన తన భర్త కలలను సాకారం చేస్తూ.. ఆతిథ్య రంగంలోకి అడుగుపెట్టింది. పచ్చని పొలాలు, పండ్ల తోటల నడుమ మండువా లోగిలి నిర్మించి.. అతిథులకు ఆహ్వానం పలుకుతున్నది. పశు పక్ష్యాదుల పలకరింపులతో అలరారే ఈ సంప్రదాయ గృహాన్ని జాయ్‌ఫుల్ వీకెండ్ డెస్టినేషన్‌గా నిలిపింది. పంటపొలాలు లేనివాళ్లు, పల్లెలకు దూరంగా వచ్చినవాళ్లు.. వారాంతంలో ఇక్కడికి వచ్చి ఆనందాన్ని వెతుక్కుంటున్నారు. ఏనాడూ పల్లె వాతావరణం తెలియని ఆమె.. పట్నవాసులకు గ్రామీణ వాతావరణాన్ని అందిస్తున్న ది. వ్యవసాయ క్షేత్రాన్ని వ్యాపార కేంద్రంగా మలిచిన గ్రీన్ ఎకర్స్ వ్యవస్థాపకురాలు తల్లా అనిత స్టార్టప్ స్టోరీ ఆమె మాటల్లోనే..

నేను పుట్టింది హైదరాబాద్‌లో. ఇక్కడే పెరిగాను. ఏనాడూ సిటీ దాటింది లేదు. పల్లెటూరు ఎలా ఉంటుందో కూడా తెలియదు. ఉద్యోగరీత్యా కొన్నాళ్లు అమెరికాలో ఉన్నాం. మా ఆయన తల్లా వెంకటేశ్వర్‌కు వ్యవసాయం అంటే చాలా ఇష్టం. ఆయనతో కలిసి వ్యవసాయక్షేత్రంలోకి అడుగుపెట్టాను. అదే గ్రీన్ ఎకర్స్ వీకెండ్ హోమ్‌కు బీజం వేసింది. 1999లో సన్నిహితులతో కలిసి కొనుగోలు చేసిన ఐదు ఎకరాల భూమిలో ఆర్గానిక్ వ్యవసాయం మొదలుపెట్టాం. అలా గ్రీన్ ఎకర్స్ కార్యకలాపాలు మొదలయ్యాయి. ఆర్గానిక్ ఫార్మింగ్ చేసినా అంతగా గిట్టుబాటు కాలేదు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్న క్రమంలో గ్రీన్ ఎకర్స్ ఫార్మ్ స్టే ఆలోచన వచ్చింది. అలా పదేండ్ల కిందట మా వ్యవసాయ క్షేత్రంలో అర ఎకరం విస్తీర్ణంతో తాతలనాటి మండువా ఇల్లు కట్టించాం. చుట్టూ ఆరు ఎకరాల్లో తోటలు పెంచి వీకెండ్ డెస్టినేషన్ హోమ్‌గా దీనిని తీర్చిదిద్దాం. నిత్యం బిజీగా ఉంటూ, ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా కలుసుకోవడానికి ఓ అందమైన వేదిక ఇది. మా ఆయన సహకారంతో మా వ్యవసాయక్షేత్రాన్ని ఎకో ఫ్రెండ్లీ విహార కేంద్రంగా మలిచాను.

**ఇల్లే అర ఎకరం:** కేరళ, కొచ్చి లాంటి ప్రాంతాలను సందర్శించినప్పుడు అక్కడ కనిపించే మండువ లోగిళ్లు నాకెంతో నచ్చాయి. వాటిని ఆదర్శంగా తీసుకొని దీనిని రూపకల్పన చేశాను. వీకెండ్‌లో సరదాగా పంటపొలాలు, పచ్చని చెట్ల నడుమ స్వచ్ఛమైన ప్రాణవాయువుతో పునరుత్తేజం కలిగించే ఫార్మ్ స్టే హోమ్ నిర్మాణం కోసం ఎంతగానో అధ్యయనం చేశాను. ఎన్నో పర్యాటక ప్రాంతాలను సందర్శించి అరుదైన కళాకృతులు సేకరించా. నిర్మాణ శైలిలోనూ ప్రత్యేకత కనిపించేలా జాగ్రత్తలు తీసుకున్నా. కనుచూపు మేరలో చిక్కటి పచ్చదనంతో దీనిని తీర్చిదిద్దాం. అర ఎకరంలో విస్తరించిన ఈ ఇంట్లో ఆరు పడకగదులు, విశాలమైన సిట్ అవుట్, ఓపెన్ జిమ్ ఏర్పాటుచేశాం. ఒకసారి గ్రీన్ ఎకర్స్‌లో అడుగుపెడితే.. ప్రపంచాన్ని మర్చిపోయి సరదాగా కాలం గడిపేయొచ్చు.

**పసందైన విందు:** యాంత్రిక జీవనంతో పోటీపడుతూ బంధాలకు దూరమైన ఎంతోమంది ఈ పచ్చని పొలాలు, పక్షుల రాగాల నడుమ సేదతీరుతున్నారు. కాంక్రీట్ జంగిల్‌లో బతుకుతున్న ఈ తరానికి మన మూలాలను పరిచయం చేయాలన్న మా సంకల్పం దీంతో నెరవేరింది. గ్రీన్ ఎకర్స్ చుట్టూ పది ఎకరాల విస్తీర్ణంలో పూర్తిగా సేంద్రియ విధానంలో పంటలు సాగు చేస్తున్నాం.

ఇక్కడ పండించిన వాటినే అతిథులకు భోజనంగా అందిస్తున్నాం. గ్రీన్ ఎకర్స్‌కు ఒకసారి వచ్చిన వారంతా మళ్లీ మళ్లీ రావడానికి ఉత్సుకత చూపుతున్నారు. పంట పొలాల మధ్య హాయిగా కాలం గడుపుతున్నారు. హైదరాబాద్‌తోపాటు బెంగళూరు నుంచి కూడా గ్రీన్‌ఎకర్స్‌లో గడిపేందుకు ఔత్సాహికులు వస్తున్నారు. విదేశాల్లో స్థిరపడి, స్వదేశానికి వచ్చినవాళ్లు తమ బంధువులతో ఇక్కడ గెట్ టుగెదర్ జరుపుకొంటున్నారు.


**అచ్చెరువొందేలా..:** ఈ స్టే హోమ్ నిర్మాణ శైలి ప్రత్యేకంగా ఉంటుంది. దీనికోసం దక్షిణ భారతంలో కొన్ని పర్యాటక ప్రాంతాలను సందర్శించి, అక్కడ నుంచి పురాతన ఫర్నీచర్ సేకరించాను. ఈ లోగిలిలో కిటికీలు, ప్రధాన ద్వారాలు, తలుపులు, స్తంభాలన్నీ కూడా వంద సంవత్సరాల కిందట డిజైన్ చేసినవాటి శైలిలో ఉంటాయి. ఇంటి ఆవరణ, పరిసరాలు కూడా ప్రత్యేకంగా ఉంటాయి. పిల్లగాలికి ఊగుతూ చిన్నారులను జోలపుచ్చే ఊయలలు, నులక మంచాలు, పడుకునేందుకు పెద్ద పీటలు ఇలా ఇక్కడున్నవన్నీ అచ్చెరువొందిస్తాయి. యూఎస్‌లో స్థిరపడిన మా పిల్లలు కరోనా సమయంలో ఇక్కడికి వచ్చారు. మూడు నెలలు గ్రీన్ ఎకర్స్‌లో మేమంతా హాయిగా గడిపాం. అదే ఆనందాన్ని నాతోపాటు మరెన్నో కుటుంబాలకు అందిస్తున్నాను.

# పౌరసేవల్లో డేటా రక్షణ ముఖ్యం

## సమాచార దుర్వినయోగంపైనా దృష్టి అవసరం

**అమరావతి,తెలంగాణ దిశ:** ఎపిలో 150 రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందించడం జరుగుతోంది. ఎలాంటి ఇబ్బంది లేకుండా పలు రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయి. మంత్రి లోకేశ్ తీసుకున్న చొరవ కారణంగా, కుల, ఆదాయ ధృవీకరణ వంటి అనేక పత్రాలను నేరుగా పొందే అవకాశం ఏర్పడింది. అయితే డేటా రక్షణ చట్టం లేకుండా కేవలం వాట్సాప్ ద్వారా అందిస్తే పౌరుల ప్రాథమిక హక్కులకు భంగకరమన్న వాదనలు వస్తున్నాయి. ఆందోళన కూడా వ్యక్తం అవుతోంది. రాష్ట్రంలో వాట్సాప్ ద్వారా ఈ గవర్నెన్స్ సేవలు అందించేందుకు కంపెనీలతో ఒప్పందం చేసుకున్నట్లు దాన్ని 18వ తేదీన ప్రారంభించబోతున్నట్లు సిఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. ఏదైనా ఒక సర్టిఫికెట్ కావాల్సి వస్తే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయాలని, వాట్సాప్‌లో అవి భద్రంగా ఉంటాయన్న గ్యారంటీ లేదన్న వాదన వస్తోంది. వాటిని దుర్వినియోగం చేయరన్న చట్టబద్ధ హామీ లేదు. 2018 నుండి డేటా ప్రైవసీ చట్టం పెండింగ్‌లోనే ఉందని, అది చట్టం కాకుండా ఇలాంటి ఒప్పందాలు పౌరుల వ్యక్తిగత భద్రతకు ముప్పని అంటున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఊడా ఇదేరకమైన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఆధార్ సహా అనేక రకాల డాక్యుమెంట్లు దుర్వినియోగమైన విషయం విదితమేనని పేర్కొన్నారు. పౌర సేవలు వేగంగా అందుతాయో లేదో గ్యారంటీ లేదని, కానీ రాజకీయ, వ్యాపార ప్రయోజనాలకు డేటా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే మీ సేవ, సచివాలయ వ్యవస్థలున్నాయని, వాట్సాప్‌తో ఒప్పందం చేసుకుని సచివాలయ సిబ్బందిని తగ్గించాలన్న యోచనలో ప్రభుత్వం ఉందని, దీనివల్ల మీ సేవ సిబ్బంది నిరుద్యోగులవుతారని అన్నారు. గోప్యంగా ఉండాల్సిన పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని అంబానీ, మెటా వంటి కార్పొరేట్ కంపెనీలపరం చేయడం అభ్యంతరకరమని పేర్కొన్నారు. డేటా ప్రైవసీ రక్షణ చట్టం వచ్చేంత వరకు ఈ ఒప్పందాన్ని అమలు చేయొద్దని, సచివాలయ సిబ్బందిని కుదించొద్దని, మీసేవా కేంద్రాలకు భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. నిజానికి సేవలు అందించడంతో పాటు, చట్టబద్ధత కూడా ముఖ్యమని గుర్తించి, డేటా రక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# పీఆర్‌పీ థెరపీతో కీళ్ల నొప్పులకు చెక్..!



మోకాళ్ల నొప్పులు వృద్ధాప్య సమస్యల్లో ఒకటిగా చెప్పుకొనేవారు. అదంతా ఒకప్పుడు. ఇప్పుడు నలభై ఏళ్లకే మోకాళ్లే కాదు ఇతర కీళ్లలోనూ నొప్పులతో తిప్పలు పడుతున్న వారి సంఖ్య పెరుగుతున్నది. ఈ సమస్యకు సకాలంలో చికిత్స చేయకపోతే శస్త్ర చికిత్స చేయాల్సిందే. ప్రారంభంలోనే పీఆర్‌పీ థెరపీతో కీళ్ల నొప్పులకు చెక్ పెట్టొచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ కీళ్ల నొప్పులకు కారణాలు ఏమిటి? నొప్పికి ముందే వాటిని ఎలా గుర్తించాలి? ఆపరేషన్ లేకుండానే పీఆర్‌పీ థెరపీతో ఎలా నివారించవచ్చో నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

కీళ్ల నొప్పులు వయసుతో సంబంధం ఉన్న వ్యాధుల్లో ఒకటిగా వైద్యులు గుర్తించారు. జీవనశైలిలో, ఆహారపు అలవాట్లలో మార్పులతో కీళ్ల నొప్పులకూ వయోసడలింపు వచ్చేసింది. అరవైకి ఇరవై ఏళ్ల ముందే మోకాళ్ల నొప్పులు బాధిస్తున్నవారు నానాటికీ పెరుగుతున్నారు. మోకీళ్లే కాదు భుజం నొప్పి, వెన్ను నొప్పి, తుంటి నొప్పి%ఔ% ఇలా శరీరంలోని కీళ్ల నొప్పులతో బాధపడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. కీళ్ల నొప్పులకు జీవన శైలి, ఆహారమే కాదు నిర్లక్ష్యమూ ఓ కారణమే.

మోకాలి నొప్పులు: కొందరిలో మోకాలి కీలులోని కార్టిలేజ్ అరుగుతుంది. దీని వల్ల కీళ్లలోని ఎముకల మధ్య రాపిడి జరుగుతుంది. అప్పుడు కీలులో నొప్పి కలుగుతుంది. ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీస్తుంది. ఈ నొప్పి వల్ల రోగి లేవడం, నడవడం కష్టంగా ఉంటుంది. వయసు రీత్యా వచ్చే ఈ సమస్యను ప్రారంభదశలోనే గుర్తించి,పీఆర్‌పీ థెరపీ చేస్తే.. సర్జరీ అవసరమే ఉండదు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే, రోగం ముదిరిన తర్వాత చికిత్స చేయాలంటే శస్త్ర చికిత్స ద్వారా కీలు మార్పిడి చేయడమే పరిష్కారం.

భుజం నొప్పి: భుజాల్లోని టెండాన్ (ఎముకను అతుక్కొని ఉండే కండరాల అంచు)కు పగుళ్లు రావడం వల్ల ఇన్‌ఫ్లమేషన్ ఏర్పడుతుంది. అంటే ఎముకను అతుక్కొనే కండరం చివరి భాగం దెబ్బతిని, ఎర్రగా మారుతుంది. అందువల్ల భుజంలో నొప్పి కలుగుతుంది. చేతిని అటూ, ఇటూ, పైకి, కిందికి కదిలించేటప్పుడు ఇబ్బందిగా ఉంటుంది. సమస్య తీవ్రంగా ఉంటే చేయి కదిలించడం కష్టం. చేతిని కదల్చలేని 'ఫ్రొజన్ షోల్డర్' అంటారు. ఈ సమస్యను సకాలంలో గుర్తిస్తే పీఆర్‌పీ థెరపీతో నివారించవచ్చు. నిర్లక్ష్యం చేస్తే సర్జరీ తప్పదు.

ఎవ్యాస్క్యులర్ నెక్రోసిస్ ఆఫ్ హిప్: కరోనా చికిత్సలో స్టెరాయిడ్స్ వినియోగించడం వల్ల ఈ సమస్యతో బాధపడే రోగుల సంఖ్య కోవిడ్ తర్వాత పెరిగింది. స్టెరాయిడ్స్ వాడితే తుంటిలోని కీళ్లలో రక్త ప్రసరణ తగ్గుతుంది. తుంటిలోని ఎముక కుళ్లుతుంది. నొప్పి తీవ్రంగా బాధిస్తుంది. తుంటిని కదిలించలేరు. ఈ సమస్య చిన్న వయసులో వస్తే వారికి పీఆర్‌పీ చికిత్స ఉత్తమమైన పద్ధతి.

టెన్నిస్ ఎల్బో సమస్య: మోచేతిలోని ఒక చిన్న ఎముకతో ఐదు కండరాలు అనుసంధానమవుతాయి. ఈ కండరాలను 'కామన్ ఎక్స్‌టెన్షన్ టెండాన్' అంటారు. ఆటలు ఆడినప్పుడు, ఏదైనా దెబ్బ తగిలినప్పుడు ఆ కండరాలు ఎముకతో అనుసంధానమైన చోట పగుళ్లు ఏర్పడతాయి. అందువల్ల తీవ్రమైన నొప్పి కలుగుతుంది. ఆటలు ఆడలేరు. అలాంటి వారికి శస్త్ర చికిత్స అందుబాటులో లేదు. వారికి పీఆర్‌పీ థెరపీతో ఉపశమనం ఉంటుంది.

అరికాళ్లలో నొప్పి: అరికాళ్లలో నొప్పి (మడమ నొప్పి)ని 'ప్లాంటార్ ఫేషి ఐటీస్' అంటారు. ఎక్కువగా నడవడం వల్ల, చెప్పులు లేకుండా పనిచేయడం వల్ల, గరుకు ప్రదేశాల్లో చెప్పులు లేకుండా నడవడటం వల్ల మడమలో ప్లాంటర్ పొర తెగుతుంది.

అప్పుడు మడమ (అరికా ళ్ల)లో తీవ్రమైన నొప్పి కలుగుతుంది. నడవడం కష్టమవుతుంది. ఈ సమస్యకు కూడా సర్జరీ లేదు. పీఆర్‌పీ థెరపీ చక్కటి పరిష్కారం.

ప్రారంభ దశలో..: కొంతమంది 30 నుంచి 40 ఏళ్ళ మధ్య వయసులో జాయింట్ పెయిన్స్ వస్తే.. అవగాహన లేక పట్టించుకోరు. ఉపశమనం కోసం ఆయింట్‌మెంట్లు రాసుకుంటారు. నూనెలతో మర్దనా చేసుకుంటారు. కొంతమంది నొప్పుల మాత్రలు వాడతారు. ఇవి వాడటం వల్ల తాత్కాలిక

ఉపశమనం కలుగుతుంది. కొన్నిరోజుల తర్వాత సమస్య మళ్లీ మొదటికి వస్తుంది. ఇంకొందరు కొన్ని ప్రత్యేక వ్యాయామాల ద్వారా తగ్గించుకోవచ్చని ప్రయత్నాలు చేస్తుంటారు. వ్యాయామాలతో కీళ్ల నొప్పులు తగ్గకపోవడమే కాకుండా తీవ్రమవుతాయి. అందుకని తరచూ నొప్పులు వచ్చినా లేక దీర్ఘకాలంగా నొప్పులు బాధిస్తున్నా వైద్యులను సంప్రదించాలి. ఎక్స్‌రే లేదా స్కానింగ్ తీయించుకోవాలి. ఇబ్బందిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పీఆర్‌పీ థెరపీతో ఆదిలోనే సమస్యకు అడ్డుకట్ట వేయవచ్చు.

కీళ్ల సమస్యల లక్షణాలు: కీళ్లలో తీవ్రమైన నొప్పి రావడం, 15 రోజుల పాటులేదా తరచూనొప్పి ఉంటే కీళ్లలో డ్యామేజ్ ఉందేమోనని అనుమానించాలి. కీళ్లను కదిలించలేకపోవడం, కీళ్లలో వాపు. మణికట్టు, భుజం, చీలమండ, భుజంలో తీవ్రమైన నొప్పి

పీఆర్‌పీ థెరపీ ఎలా చేస్తారు?: 'ప్లేట్‌లెట్స్ రిచ్ ప్లాస్మా' థెరపీని 'పీఆర్‌పీ థెరపీ' అంటారు. ఇది పాత చికిత్సా పద్ధతే! కొన్ని కారణాల వల్ల ఈ పద్ధతి ప్రాచుర్యంలో లేదు. ఐదారేళ్ల నుంచి ఈ చికిత్సా విధానానికి ఆదరణ పెరుగుతున్నది. ఈ థెరపీ గురించి అనేక పరిశోధనలు జరిగాయి. మెరుగైన ఫలితాలు గుర్తించడంతో దీనికి మళ్లీ డిమాండ్ పెరిగింది. ఈ పీఆర్‌పీ చికిత్సా పద్ధతిలో రోగి నుంచి 20 మిల్లీ లీటర్ల రక్తాన్ని సేకరిస్తారు. ఆ రక్తాన్ని ఒక టెస్ట్ ట్యూబ్‌లో నింపిన తర్వాత పీఆర్‌పీ సెంట్రిఫ్యూజ్ మెషిన్‌లో తిప్పుతారు. రక్తంనుంచి 'గ్రోత్ ఫ్యాక్టర్ సెల్స్' వేరవుతాయి. ఈ సెల్స్‌నుదెబ్బతిన్న కీలుభాగంలోకి ఇంజెక్షన్ ద్వారా ఇస్తారు. కార్టిలేజ్ దెబ్బతిన్న భాగంలోకి గ్రోత్ ఫ్యాక్టర్ సెల్స్'ని పంపడం వల్ల ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది. కార్టిలేజ్ రీ మోడలింగ్ (పునరుత్పత్తి) జరుగుతుంది. ఈ విధంగా సమస్య తీవ్రతను బట్టి రెండు లేదా మూడు సార్లు పీఆర్‌పీ థెరపీ చేయాల్సిన అవసరం ఉంటుంది. థెరపీ అనంతరం మూడు నుంచి నాలుగు నెలలపాటు వైద్యుల పరిశీలన (ఫాలో అప్) అవసరం. థెరపీ అనంతరం కొన్ని జాగ్రత్తలు, ఆహార నియమాలు పాటించాలి. వైద్యులు సూచించిన వ్యాయామాలు చేయాలి. క్రీడల్లో గాయపడ్డ వారికి కూడా పీఆర్‌పీ థెరపీ మంచి ఫలితాలు ఇస్తుంది.





# మారని మధ్యతరగతి స్థితిగతులు



ఎక్కడ చూసినా ఉరుకులు– పరుగులు. కుటుంబ పోషణ కోసం పడరాని పాట్లు, ఆరోగ్య సంరక్షణ కోసం ఉదయాన్నే వ్యాయామాలు.. పిల్లల చదువుల కోసం తంటాలు పడుతూ, లక్షల్లో ఫీజులు కడుతూ, హైరానా పడుతూ, నిద్రలేని రాత్రులు గడుపుతూ, మానసిక రుగ్మ తలకు గురవుతున్న మధ్యతరగతి జీవుల ఆర్థిక స్థితిగతులు మారకుండా సాంకేతిక పరిజ్ఞానం పేరుతో ఏదో సాధించేశామని చెప్పుకోవడం అతిశయోక్తి మాత్రమే కాగలదు. విజ్ఞానం పెరిగినా ఆర్థిక బాధలు ఆయుష్షును మింగేస్తున్నాయి. మానవ విజ్ఞానం గగనాన్ని తాకింది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచాన్ని దగ్గర చేసింది. అయినా ఎక్కడో ఏదో వెలి తి, అసంతృప్తి కనిపిస్తున్నాయి. ఒకప్పటికీ, ఇప్పటికీ మానవ జీవితంలో ఎన్నో మా ర్పులు సంభవించాయి. మానవ జీవిత గమనంలోని మలుపులను, మార్పులను ఒక్కసారి అవలోకనం చేసుకోవడానికి చరిత్ర పుటలను వెనక్కి తిప్పి చూస్తే మనకే ఆశ్చర్యం కలుగక మానదు. మానవ పరిణామ క్రమం ఒక ఎత్తయితే, నాగరికత పెరిగిన తర్వాత మనిషి జీవన విధానంలో సంభవించిన పెను మార్పులు మరొక ఎత్తు. దీనికి కారణం మనిషి ఆలోచనలు, ఆ ఆలోచనలకు కార్యరూపమిచ్చి, ప్రయోగాత్మక పద్ధతిలో విశ్లేషించడం, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల ప్రదర్శించడం. తాము ఊహించిన విషయాలు, ఆలోచనలు నిజమా? కాదా? అనే అంశం పై ప్రయోగాల ద్వారా నిర్ధారణకు రావ డం విజ్ఞాన తృష్ణకు దారితీసింది. దీనినే క్లుప్తంగా సైన్స్ అని చెప్పవచ్చు. ప్రపంచ గమనాన్ని మార్చిన సైన్స్ ప్రజా జీవితాలను ఎంతో సౌకర్యవంతంగా మలచింది. ఈ ప్రపంచంలో ప్రతీ జీవికి తెలివితేటలున్నాయి. అయితే మానవజాతికున్న మేధస్సు మిగిలిన జీవరాశులకు లేకపోవడం వల్ల సమస్త ప్రాణులను, సకల సృష్టిని శాసించగల స్థితికి మానవుడు చేరుకున్నాడు. మానవ సామర్థ్యానికి ఆసక్తి, పట్టుదల తోడు కావడం వల్ల ఏదైనా సాధించగల మహోన్నత స్థితిని సాధించాడు. పూర్వకాలంలో కొన్ని ప్రపంచ దేశాలు పలు రకాల మహమ్మారులకు తుడిచిపెట్టుకుపోయాయి. ఇలాంటి సం ఘటనలు వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడానికి దోహదం చేసాయి. ఇటీవలి కాలంలో కోవిడ్ మహమ్మారికి ప్రపంచం సుమారు రెండు సంవత్సరాలు స్తంభించిపోయింది. మానవ విజ్ఞానం వల్ల ఈ మహమ్మారికి త్వరితగతి న వ్యాక్సిన్ కనిపెట్టడం జరిగింది.మశూచి, ప్లేగు, కలరా వంటి మహమ్మారుల వల్ల కోట్లాది మంది ప్రజలు మృత్యువాత పడ్డారు. అప్పట్లో వైద్యశాస్త్రం అంతగా అభివృద్ధి చెందలేదు. ఈ కారణంగానే ఇంతటి విధ్వంసం జరిగింది. ఎడ్వర్డ్ జెన్నర్ ప్రపంచంలో మొట్టమొదటి సారిగా వ్యాక్సిన్‌ను కనిపెట్టి మశూచికి అడ్డుకట్ట వేసాడు. తర్వాత కాలంలో అనేక వ్యాధులకు అనేక వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చి, మరణాల సంఖ్యను తగ్గించాయి. ఈ విశాలమైన భూభాగంపై మానవాళి భాగస్వామ్యం ఒకశాతం మాత్రమే. భూతలంపై ఇంత స్వల్ప శాతం గల మానవుడు 99 శాతం జీవరాశులను శాసించ డం, కేవలం మానవ దయాదాక్షిణ్యాల మీద పలు జీవరాశుల మనుగడ ఆధారపడి ఉండడం పెరిగిన మానవాధిక్యతకు పరాకాష్ఠగా చెప్పవచ్చు.మానవ విజ్ఞానం పెరగడం, టెక్నాలజీ శరవేగంగా మానవ జీవితాల్లో ప్రవేశించడం వల్ల అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చిన మాట వాస్తవం. అనేక రంగాల్లో మానవ మేధ స్సు ప్రపంచ గమనాన్ని సమూలంగా మార్చడం జరిగింది. పంచభూతాలను సైతం తమ అధీనంలోకి తెచ్చుకోవాలని ఆశిస్తున్న శాస్త్ర విజ్ఞానం మరణాన్ని జ యించడంలో మాత్రం వైఫల్యం చెందింది. వార్ధక్యాన్ని నిలువరించి, వయసును తగ్గించడానికి ఏజ్ రివర్సింగ్ పేరిట పరిశోధ నలు జరుగుతున్నాయి. శాస్త్ర పరిశోధనల విషయంలో కూడా ఇకపై సంయమనం పాటించాలి.ఒకవైపు సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినా, మరోవైపు ప్రజాజీవితం సాఫీగా సాగడం లేదు. చాలా దేశాలు పేదరికంతో అలమటిస్తున్నాయి. తినడానికి తిండి, ఉం డడానికి గూడు, తాగడానికి సరైన నీరు దొరక్క అత్యంత దుర్భర జీవితం గడుపుతున్న అభాగ్యుల ఆర్తనాదాలు శూన్యంలో కలిసిపోతున్నాయి. విద్య,వైద్య సదుపాయాలు లేక ప్రపంచంలో చాలామంది ప్రజలు మిగిలిన ప్రపంచంతో పోటీ పడలేక దైన్యంగా,భారంగా జీవితాలను నెట్టు కొస్తున్నారు. పేదరికంలో మగ్గిపోతున్న దేశాల సంగతి ఈ విధంగా ఉంటే, అభివృద్ధి చెందిన,అభివృద్ధి సాధించిన దేశాల పరిస్థితి మరో విధంగా ఉంది. పెరిగిన కాలుష్యం మనం పీల్చే గాలిని విషతుల్యం చేస్తున్నది.మనం భుజించే ఆహారం రసాయనాలతో నిండి ఉంటున్నది. ఒకవైపు భూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. శీతల దేశాలు కూడా రాబోయే కాలంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల అనేక మార్పులు సంతరించుకునే అవకాశాలున్నాయి. నీటి లభ్యత లేక పంటలు పండక, పలు దేశాల్లో ఆహార భద్రతకు పెను ప్రమాదం ఏర్పడే అవకాశముంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను అదుపు చేయకపోతే సమస్త భూగోళం గందరగోళంలో పడే అవకాశముంది.ఏది ఏమైనప్పటికీ పెరుగుతున్న విజ్ఞానం వలన కొత్తగా సమస్యలు ఉత్పన్నం కారాదు. మన పరిశోధనల గమ్యం మారాలి. ప్రజలందరూ ఆరోగ్యవంతంగా జీవించే విధంగా మార్గాలుచూపాలి. పరిశుభ్రమైన నీరు అందరికీ అందాలి. అంతరిస్తున్న నీటి వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. రసాయనాలకు ప్రత్యామ్నాయ ంగా కాలుష్యానికి తావులేని ఆవిష్కరణలు జరగాలి. ప్రజలకు ఆరోగ్య వంతమైన జీవన విధానం అందించడంలో శాస్త్రవేత్తలు కృషిచేయాలి. నూతన పరిశోధనల వల్ల ఏర్పడే విపత్కర పరిణామాలకు పరిష్కారం కనుగొనాలి. మానవాళికి ఇబ్బంది లేని పరిశోధనలకు ప్రాధాన్యత నివ్వాలి కాలక్రమంలో జరిగిన అనేక మార్పుల వల్ల మానవుడు నేడు ఆధునిక యుగానికి ఆవిష్కర్తగా మారాడు. ఎన్నో సంఘటనలు, ఎన్నో ఆలోచనలు,ఎన్నో పరిశోధనల ఫలితంగా మనిషి ఎంతగా ఎదిగినా ఏదో సాధించాలనే తపనతో నిరంతరం తపించడం అతని నైజం. అయితే మానవ ఎదుగుదలకు సంస్కారా న్ని, వివేకాన్ని,విలువలను జోడించాలి. అలాగే అవినీతి, విపరీతమైన ఆర్థిక అంతరాలు ప్రజల జీవన ప్రమాణాలను దిగజార్చుతున్నాయి. ఈ ప్రపంచంలో కొందరు అత్యంత విలాసవంతమైన జీవితం గడుపుతుంటే, మరికొంతమంది జీవితాలు నిరంతరం ఆవేదనాభరి తంగా ఉంటున్నాయి. సాంకేతిక విప్లవం తెచ్చిన మార్పులతో వీరి జీవితాలు మారతాయా? ఇలాంటి సమస్యలకు పరిష్కారం ఆలోచించాలి. ప్రజల జీవన ప్రమా ణాలు మెరుగుపడాలంటే వారి ఆర్థిక స్థితిగతు లను మార్చాలి. ఆర్థిక పరిపుష్టితో విజ్ఞాన శాస్త్ర ఫలితాలను సులభంగా అందుకోవచ్చు. జనజీవితాలకు ఆరోగ్య భద్రత, పెరిగినా, ఎన్ని ఆవిష్కరణలు జనబాహుళ్యాన్ని ముంచెత్తినా ప్రయోజనం శూన్యం. ప్రపంచ దేశాలన్నీ ఆహారభద్రతకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలి. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నా, దానిని అందుకునే అవకాశం అందరికీ లేకపోవడం, సైన్స్ ప్రయోజనాలు అందుబాటు లోకి వచ్చినా, సైన్స్ఆవిష్కరణలను అందుకోలేని ప్రజల ఆర్థిక పరిస్థితులపై దృష్టిసారించాలి.



# తిరువూరు ఎపిసోడ్‌పై టీడీపీ హైకమాండ్ దృష్టి..!

**విజయవాడ,తెలంగాణ దిశ:** తిరువూరు టీడీపీలో గ్రూప్ రాజకీయాలు చల్లారడం లేదు. స్థానిక ఎమ్మెల్యే, లోకల్ టీడీపీ నేతల మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. స్థానిక నేత రమేశ్ రెడ్డిపై చర్యలు తీసుకోకుంటే రాజీనామా చేస్తానంటూ ఎమ్మెల్యే అధిష్ఠానానికి అల్టిమేటం జారీ చేశారు. ఎమ్మెల్యే బాగోతాలు బోలెడు ఉన్నాయంటూ స్థానిక పార్టీ నేతలు రచ్చకెక్కారు. తిరువూరు ఎపిసోడ్‌పై టీడీపీ హైకమాండ్ దృష్టిసారించింది. నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టీడీపీ వర్గపోరు పార్టీ హైకమాండ్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. స్థానిక ఎమ్మెల్యే, లోకల్ లీడర్ల మధ్య తరుచూ వివాదాలు రాజుకుంటున్నాయి. తాజాగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ రావు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అలవాల రమేష్‌రెడ్డి మధ్య విభేదాలు భగ్గుమన్నాయి.ఓ మహిళను రమేశ్ రెడ్డి వేధించారంటూ ఎమ్మెల్యే కొలికిపూడి తీవ్ర ఆరోపణలు చేయడంతో ఒక్కసారిగా పార్టీలో తీవ్రచర్చనీ యాంశమైంది. సొంత పార్టీ నేతపైనే ఎమ్మెల్యే ఆరోపణలు చేయడంతో హాట్ టాపిక్‌గా మారింది. ఎమ్మెల్యే ఉద్దేశపూర్వకంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారంటూ రమేశ్ రెడ్డి వర్గం రివార్స్ అటాక్ మొదలుపెట్టారు. ఇలా స్థానిక గ్రూప్ రాజకీయాలు తిరువూరులో నాటకీయ పరిణామాలకు తెరతీశారుకూటమి పొత్తులో భాగంగా అనేకమంది టీడీపీ సీనియర్ ఎమ్మెల్యేలకు, పార్టీ విధేయులకు కూడా దక్కని సువర్ణ అవకాశం కొలికపూడిని వరించింది. మొదటసారి ఎమ్మెల్యే అయిన కొలికపూడి ప్రభుత్వ కార్యక్రమాలతో కన్నా వ్యక్తిగత వివాదాలతోనే ఎక్కువగా వార్తలలో నిలుస్తున్నారు. నిత్యం ఏదో ఒక వివాదంతో వార్తలలో నిలుస్తూ చివరికి టీడీపీ పార్టీ అధిష్టానం ఆగ్రహానికి గురయ్యారు. అలాగే ఆ పార్టీ క్రమశిక్షణా సంఘం ముందు గతంలో హాజరై వివరణ కూడా ఇచ్చుకున్నారు కొలికపూడి.పార్టీ క్రమశిక్షణ సంఘం విచారణ చేపట్టిన తర్వాత కొలికిపూడి కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపంచారు. అయితే ఇప్పుడు ఆకస్మాత్తుగా కొలికపూడి జూలు విదిల్చారు. రమేశ్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని అధిష్టానానికి ఆల్టిమేటం జారీ చేశారు. రమేశ్ రెడ్డిపై తాను ఫిర్యాదు చేసి పది రోజులు అవుతున్నా పట్టించుకోలేదని, 48 గంటల్లో రమేశ్ రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే ఎమ్మెల్యే పదవికే రాజీనామా చేస్తానని ప్రకటించి కాక రాజేశారు. ఎప్పుడూ అధిష్టానం నుంచి అక్షింతలు వేయించుకునే కొలికపూడి రివర్స్ లో పార్టీ అధిష్ఠానంపై అటాక్ చేయడం పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ డిబెట్ పాయింట్‌గా మారింది.మొత్తానికి తిరువూరు ఎపిసోడ్‌పై టీడీపీ హైకమాండ్ దృష్టి సారించింది.

తిరువూరులో జరిగిన పరిణామాలపై నివేదిక ఇవ్వాలని పార్టీ హైకమాండ్ ఆదేశాలు జారీ చేసింది. జిల్లా పార్టీ అధ్యక్షుడు, రీజినల్ కో ఆర్డినేటర్, విజయవాడ ఎంపీ, ముగ్గురిని కలిపి నివేదిక ఇవ్వాలని అధిష్టానం ఆదేశించింది. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాస్ ఆరోపణలను రమేశ్‌రెడ్డి తీవ్రంగా ఖండిస్తున్నారు. ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివా సరావు తనను 2 కోట్లు డిమాండ్ చేశారని ఇవ్వనందుకే కక్షగట్టారని రమేష్‌రెడ్డి చెబుతున్నారు. 3 దశాబ్దాలుగా టీడీపీ తరఫున ప్రజలకు సేవ చేసుకుంటూ బతుకుతుంటే, లేనిపోని నిందలు వేస్తూ సస్పెండ్ చేయించేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఏదీఏమైనా తిరువూరు టీడీపీలో వర్గపోరు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వివాదంపై రిపోర్ట్ తీసుకున్నాక హైకమాండ్ ఎటువంటి చర్యలు తీసుకుంటుందనేది ఉత్కంఠగా మారింది. పార్టీ ఐక్యతను కాపాడుకోవడం టీడీపీ ముందున్న ప్రధాన సవాలుగా కనిపిస్తోంది. మరి ఈ ఎపిసోడ్ ఇంకెన్ని మలుపులు తీసుకుంటుందో చూడాలి.

# బలమైన నేతగా సుజనా



**విజయవాడ,తెలంగాణ దిశ:** బీజేపీ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు సుజనా చౌదరికి ఈసారి రాజకీయంగా కలసి రాలేదని అనుకోవాలి. బీజేపీలో ఉన్నప్పటికీ ఆయన కేవలం ఎమ్మెల్యేగా ఒక నియోజకవర్గా నికి పరిమితం కావాల్సి వచ్చింది. రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా ఆయన ఢిల్లీలో ఒక ఊపు ఊపిన నేత నేడు మౌనంగానే ఉంటున్నారు. తన నియోజకవర్గానికే పరిమితి అయ్యారు. కాదు.. కాదు.. నియోజకవర్గానికి.. అందులోనూ విజయవాడలోని ఒక ప్రాంతానికే పార్టీ పరిమితం చేసిందని చెప్పక తప్పదు. సుజనా చౌదరి సామాజికంగా, ఆర్థికంగా బలమైన నేత. టీడీపీ నుంచి బలమైన నేతగా ఎదిగినా 2019 ఎన్నికల్లో పార్టీ రాష్ట్రంలో ఓటమి పాలయిన తర్వాత సుజనా చౌదరి బీజేపీలోకి జంప్ అయ్యారు. అప్పటి వరకూ కేంద్ర మంత్రిగా ఆయన రాష్ట్రంలో పర్యటిస్తూ హల్ చల్ చేసేవారు. ఆయన తనకంటూ ఒక ఇమేజ్ ను ఏర్పరుచు కున్నారు. కానీ బీజేపీ ఆయనను ఎక్కడ కొట్టాలో అక్కడ కొట్టినట్లుయి ందన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి. మొన్నటి ఎన్నికల్లో సా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి సుజనా చౌదరి పోటీ చేశారు. పార్టీ కూడా వెంటనే ఆయన కు ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చింది. ఎంపీ టిక్కెట్ ఆశిస్తే ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి మొదటి దెబ్బ కొట్టిందంటారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో కూటమిలోని మూడు పార్టీలూ ఒక్కసారి కూడా గెలిచిన దాఖలాలు లేవు. తెలుగుదేశం పార్టీ ఒక్కసారి గెలిచింది కానీ అదీ 1983లో మాత్రమే. అంటే ఎన్టీఆర్ పార్టీని స్థాపించి నప్పుడు మాత్రమే ఇక్కడ టీడీపీ గెలిచింది. 1983 తర్వాత తెలుగుదేశం పార్టీకి ఇక్కడ విజయం అనేది దొరకలేదు. అంటే నలభై ఏళ్లకు పైగానే పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ జెండా చూడటం లేదనే చెప్పాలి. 2009లో వెల్లంపల్లి శ్రీనివాస్ ఇక్కడి నుంచి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా గెలిచారు. అయితే ఇక్కడ నుంచి సుజనా చౌదరి ఎట్టకేలకు నెగ్గుకొచ్చారు. గెలిచి చూపించారు. పార్టీ నాయకత్వం కూడా ఊహించలేదంటారు. ఆనియోజకవర్గం చరిత్ర చూస్తే ఎవరైనా అక్కడి నుంచి పోటీ చేయడానికి భయపడే పరిస్థితి ఉంటుంది. ఈ నియోజకవర్గంలో ముస్లింలే ఎక్కువగా ఉంటారు. ఇక్కడ కాంగ్రెస్ నుంచి 1972లో అసిబ్ బాషా, 1989లో ఎంకే బేగ్, 1999లో కాంగ్రెస్, 20214లో వైసీపీ నుంచి జలీల్ ఖాన్ , 20024లో కమ్యునిస్టు పార్టీ అభ్యర్థిగా నాజర్ వలి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. వామపక్షాలు కూడా బలంగా ఉన్నాయి. అంటే ఆ ఓటు బ్యాంకు సుజనాకు రావడం కష్టమేనని భావించి టిక్కట్ ఇచ్చిందా? అన్న అనుమానాలు అందరిలోనూ కలిగాయి. కానీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ సుజనా చౌదరి గెలుపొందారు. సుజనా చౌదరి తాను ఎమ్మెల్యేగా గెలవడం, కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడంతో మంత్రి పదవి రావడం ఖాయమని భావించారు. కానీ ఆయన ఆశలుతలకిందులయ్యాయి. 2014లో కమ్మ సామాజికవర్గం నుంచి కామినేని శ్రీనివాసరావుకు అప్పట్లో మంత్రి పదవిలభించడంతో అదేకోటాలో తనకు లభిస్తుందనిగట్టిగా నమ్మ కం పెట్టుకున్నా ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. సత్యకుమార్ కు మంత్రి పదవి లభించడంతో సుజనా తీవ్ర నిరాశకు గుర య్యారు. అప్పటి నుంచి పెద్దగా పార్టీలో యాక్టివ్ గా లేకపోవడంతో పాటు తన నియోజకవర్గానికే పరిమితం అవుతున్నారు. అలాగని పార్టీ కేంద్ర నాయకత్వాన్ని కాదనే సాహసాన్నిసుజనా చౌదరి చేయరన్నది వాస్తవం. ఎందుకంటే కేంద్ర నాయకత్వంతో పెట్టుకుంటే పాత కేసులు తిరగదోడే అవకాశముండటంతో సమయం కోసం వెయిట్ చేయడం తప్ప సుజనా చేయగలిగిందేమీలేదు.

# తిరుమల భక్తుడికి శాశ్వత ఐడీ..!

## రాబోయే రోజుల్లో ఆ ఐడీ ద్వారానే దర్శనం, సేవలు, గదుల బుకింగ్



**తిరుమల,తెలంగాణ దిశ:**తిరుమల శ్రీనివాసుడిని దర్శించుకునేందుకు భక్తులు నానా కష్టాలు పడతారు. సుదూర ప్రాంతాల నుంచి అక్కడికి వస్తుంటారు. ఒక్కసారి శ్రీవారిని దర్శించుకుంటేచాలని కొందరు అనుకుంటారు. మరికొందరైతే ప్రతీ ఏడాది వెళ్తున్నారు. ప్రతీ రోజూ వేలల్లో భక్తులు అక్కడికి వస్తుంటారు. అయినా గంటల తరబడి భక్తులు క్యూ కాంప్లెక్సుల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. భక్తులకు వేగంగా దర్శనం అయ్యేందుకు టీటీడీ చర్యలు చేపడుతోంది. దీనికి టెక్నాలజీని వినియోగించుకోవాలని భావిస్తోంది. సీఎం చంద్రబాబు సూచన మేరకు గూగుల్‌తో ఒప్పందానికి రెడీ అవుతోంది. టీటీడీ-గూగుల్ మధ్య మరో వారంలో ఒప్పందం జరగనుంది. ఈ ఒప్పందం ప్రకారం తిరుమలకు వచ్చే భక్తుల దర్శనాలతోపాటు వసతి, వివిధ సేవల కోసం గూగుల్ సాయం తీసుకోనుంది.తిరుమలకు ఏ సీజన్‌లో భక్తులు అధికంగా వస్తున్నారు? రద్దీ ఎక్కువగా ఎక్కడ ఉంటోంది? ఏటైమింగ్ ఎక్కువగా దర్శించుకుంటున్నారు? అనే సమాచారం టీటీడీ తెలియనుంది. అందుకు అనుగుణంగా గూగుల్ తన సేవలు అందించనుంది. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేసుకోవడా నికి వీలవుతుంది.దర్శనానికి సంబందించిన విధివిధానాలు, డ్రెస్ కోడ్, స్థానికంగా అనుసరించాల్సిన నియమాల గురించి ఏఐ సాయంతో భక్తులు తెలుసుకోవడం ఇక ఈజీ అవుతుంది. దేశ విదేశాల నుంచి భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో వారి భాషల్లో సమాచారం అందించనుంది.ఒప్పందం తర్వాత గూగుల్ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. గతంలో ఎదురైన ఘటనలు దృష్టిలో ఉంచుకుని మార్పులు చేర్పులు చేయనున్నారు. ఆతర్వాత ఏఐని వినియోగించనున్నారు. కొన్ని దేవాలయాలు ఏఐని వినియోగిస్తున్నాయి. కేవలం భక్తులకు సమాచారం అందించడానికే పరిమితమైంది. తిరుమలలో ఏఐ సేవలు ఉచితంగా అందించడానికి గూగుల్ ముందుకొచ్చింది.గూగుల్ మ్యాప్‌ల ద్వారా ఎప్పటికప్పుడు రద్దీ గురించి భక్తులు తెలుసుకోవడం వీలవుతుంది. ముఖ్యంగా భక్తులు ఎక్కువగా గదుల కోసం సీఆర్వో కార్యాలయం వస్తుంటారు. ఆ తర్వాత అన్న ప్రసాద కేంద్రం, కల్యాణ కట్ట వద్ద రద్దీ, ఆరోగ్య కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో ఇకపై ఎవర్నీ అడగాల్సిన అవసరం ఉండదు. నేరుగా ఫోన్ ద్వారానే సమాచారం తెలుసుకోవచ్చు. వారి ఫోన్‌లకే ఆయా నోటిఫికేషన్లు వస్తాయి.తిరుమలలో గూగుల్ ఏఐ ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయనుంది. తద్వారా అనుమానితులు, నిందితులు ఎవరైనా సంచరిస్తున్నారా? అన్నది నేరుగా విజిలెన్స్ సిబ్బందికి తెలియనుంది. దీంతో వారిపై నిఘా ఉంచేందుకు వీలవుతుంది. నిందితుల ఫొటోలు నిక్షిప్తంగా ఉంటాయి కూడా. ఏఐ ద్వారా దళారులకు అడ్డుకట్ట వేయవచ్చు. ఫలితంగా మోసపోయే భక్తుల సంఖ్య తగ్గడం ఖాయమన్నది టీటీడీ ఆలోచన. గూగుల్ ఏఐ ప్రాజెక్టు సక్సెస్ అయితే ఒక్కో భక్తుడికి శాశ్వత ఐడీ రానుంది.రాబోయే రోజుల్లో భక్తులు ఆఐడీ ద్వారానే దర్శనం, సేవలు, గదుల బుకింగ్ చేసుకోవచ్చు. ఆభక్తుడు తిరుమల వచ్చినప్పుడు తన ఫోన్ ద్వారా సంబంధిత సేవలు తెలుస్తాయి.ఎవరెన్నిసార్లు దర్శనానికి వచ్చారు? ఎన్ని గదులు తీసుకున్నారనేది సమాచారం టీటీడీ వద్ద ఉండనుంది. కేవలం సమాచారానికి షేర్ చేయడానికి మాత్రమే కాకుండా రెండో వైపు తిరుమలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వారి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు అందించే అవకాశం ఉండనున్నట్లు తెలుస్తోంది.

# పిఠాపురంలో టీడీపీ,జనసేనల మధ్య వార్..!?




**కాకినాడ,తెలంగాణ దిశ:** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజక వర్గంపై పెద్దగా దృష్టి పెట్టడం లేదనిపిస్తుంది. అన్నీ తెలిసి మౌనంగా ఉంటున్నారా? లేక వాటంతట అవే సర్దుకుంటాయని భావిస్తున్నారో తెలియదు కానీ పవన్ కల్యాణ్ మౌనం మాత్రం పిఠాపురం టీడీపీ నేతలకు ఎక్కడో కాలుతున్నట్లే కనపడుతుంది. వరసగా జరుగుతున్న ఘటనలు చూస్తుంటే పవన్ కల్యాణ్ కు అన్నీ తెలిసి జరుగుతున్నాయని అనుకోవాలని తెలుగు తమ్ముళ్లు భావిస్తుంటే, పవన్ వస్తే అంతా సెట్ రైట్ అవతుందని జనసైనికులు చెబుతున్నారు. అసలు పిఠాపురం నియోజకవర్గాన్ని ఎందుకు జనసేన నేతలు ఇంత కాంట్రవర్సీతో కొని తెచ్చుకుంటున్నారన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభకు ముందు నుంచే టీడీపీ, జనసేనల మధ్య వార్ ప్రారంభమయినట్లు కనిపిస్తుంది. ఎలాగంటే మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ పిఠాపురం అంటేపవన్ కల్యాణ్ అడ్డా అని అనడం, అక్కడ మరో నేతకు అవకా శం లేదని చెప్పడం వివాదంగా మారింది. నాదెండ్ల మనోహర్ అలాంటి వ్యాఖ్యలు చేశారంటే పవన్ కల్యాణ్ కు తెలియకుండా చేశారని అనుకోలేం. అందులో పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ఏం మాట్లాడినా జనసేన నేతలు ఆచితూచి మాట్లాడతారు. నాదెండ్ల మనోహర్ పవన్ కల్యాణ్ అడ్డా పిఠాపురం అనడంతో వర్మతో పాటు అనేక మంది టీడీపీ నేతలకు కొంత ఇబ్బందికరంగా మారింది. తర్వాత ఆవిర్భావ సభలోనూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు మరింత ఆజ్యాన్ని పోశాయి. పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలుపునకు పవన్ ఒక కారణమయితే,జనసేన క్యాడర్ మరో కారణమని, ఎవరైనా తామే పవన్ విజయానికి కారణమని భావిస్తే వారి ఖర్మ అని చేసిన వ్యాఖ్యలు వర్మతో పాటు టీడీపీ స్థానిక నేతల్లో గునపాలు దిగినట్లయింది. దీంతో పాటు అదే సభలో పవన్ కల్యాణ్ కూడా టీడీపీని అధికారంలోకి తెచ్చామని చెప్పి మరింత వివాదానికి తావిచ్చారు. అప్పటి నుంచి పిఠాపురం నియోజకవర్గంలో ఇటు టీడీపీ, అటు జనసేన నేతలు, క్యాడర్ మధ్య పొసగడం లేదన్నది యదార్థం. కానీ రెండు పార్టీల అగ్రనేతలు పిఠాపురం లో జరుగుతున్నవిషయాలను పట్టించుకోకపోవ డంతో రోజురోజుకూ ముదురుతున్నాయి. తాజాగా పిఠాపురం జనసేన ఇన్ ఛార్జి మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిని టీడీపీ క్యాడర్ అడ్డుకుంది. నియోజ కవర్గంలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం సందర్భంగా ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. తమ నేత వర్మకు ఈ కార్యక్రమానికి ఆహ్వానం అందకపోవడం వల్లనే టీడీపీ శ్రేణులు బరస్ట్ అయ్యారంటున్నారు. ఇలా పిఠాపురంలో రెండు పార్టీల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుంది. కానీ పవన్ కల్యాణ్ మాత్రం విభేదాలను మాపే ప్రయత్నం చేయకపోవడం కూడా టీడీపీ నేతలకు మరింత ఆగ్రహాన్ని తెప్పిస్తుంది. ఇంత జరుగుతున్నా తమ పార్టీ నేతలకు, క్యాడర్ కు సర్దిచెప్పాల్సిన పవన్ మౌనం పాటించడం వెనక వర్మను సైడ్ చేయాలన్న లక్ష్యమే కనిపిస్తుందన్న అభిప్రాయం పిఠాపురం టీడీపీ నేతల్లో మరింత బలపడుతుంది. మరి ఈ వివాదం ఎటు దారి తీస్తుందన్నది చూడాలి.

వరుస సమీక్షలు: పిఠాపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని, మౌలిక వసతుల కల్పన విషయంలో చురుగ్గా వ్యవహరించాలని అధికారులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. పిఠాపురం నియోజక వర్గంలో ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పాడా) డైరెక్టర్ పర్యటించి అభివృద్ధి పనులపై సమీక్షించారు. తమ పర్యటన వివరాలను ఉప ముఖ్యమంత్రికి తెలియచేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిధులతో చేపడుతున్న రహదారి పనులు, ఉపాధి హామీ కార్యక్రమాల అమలుపై పురోగతి నివేదికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని గ్రామాలు, పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు నగర పంచాయతీల్లో తాగు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ వేసవి సమయంలో నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయాలు ఉండకూడదని, సమ్మర్ స్టోరేజి ట్యాంక్స్ దగ్గర తనిఖీలు చేయాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుస్తున్నాము. వాటిని సద్వినియోగం చేసి ప్రజలకు మేలు చేసే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పవన్ తెలిపారు. అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి. ప్రతి వారం ఈ పనులపై సమీక్ష చేపడతాను. అధికారులు క్షేత్ర స్థాయి పురోగతిని నిశితంగా పరిశీలించాలి. పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందు కు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తన కార్యాలయ దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థ పని చేస్తోందని.. విద్యుత్ అంతరాయ సమస్య ఉందని తెలియగానే టిడ్కో గృహాల దగ్గర రూ.3 కోట్లతో 5 ఎం.వి.ఎ సామర్థ్యంతో కొత్త సబ్ స్టేషన్ పనులు చేపట్టామమ న్నారు. అమృత్ 2.0 ద్వారా పిఠాపురం పట్టణంలో తాగు నీటి సమస్యలు పరిష్కరించేందుకు ఇప్పటికే పురపాలక శాఖ అధికారులతో సమీక్ష చేశామని పిఠాపురం ? ఉప్పాడ రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలిగామమన్నారు. రూ.59.7 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఉపాధి హామీ పథకంలో రూ.40.2 కోట్లతో 444 రోడ్డు పనులు చేపట్టాము. అదే విధంగా 431 గోకులాలు పిఠాపురం నియోజకవర్గానికి ఇచ్చాము. పిఠాపురంలో ప్రభుత్వ ఆసుపత్రిని సి.హెచ్.సి. నుంచి ఏరియా ఆసుపత్రి స్థాయికి పెంచాము. అందుకు అనుగుణంగా రూ.38.32 కోట్లు నిధులు వచ్చాయి. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ ఏ విధంగా చూపుతుందో తెలిపేందుకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూరుస్తో ంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మార్గదర్శకత్వ ంలో వాటిని సద్వినియోగపరుస్తున్నాము. ఈ క్రమంలో అధికారులు, ఉద్యోగులు సానుకూల దృక్పథంతో పని చేస్తే సత్ఫలితాలు వస్తాయ న్నారు.నియోజకవర్గంలో శాంతిభద్రతల అంశంపై ప్రత్యేక సూచనలు చేశారు. పిఠాపురం నియోజక వర్గ పరిధిలో పోలీసింగ్ వ్యవహారంపై పత్రికల్లో వచ్చిన కథనాలను ఉటంకిస్తూ, నాలుగు పోలీస్ స్టేషన్లలో ఉన్న పరిస్థితిపై ఇంటెలిజెన్స్ నివేదిక తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవినీతికి పాల్పడుతున్న పోలీసు అధికారుల మూలంగా శాఖ చులకన అవుతోందన్నారు. ప్రజలను ఇబ్బందిపెట్టే నేరస్తులనే కాదు, వారికి అండగా ఉండే నాయకులను, పోలీసులను కూడా ఉపేక్షించకూడదన్నారు. తన దృష్టికి వచ్చిన కొన్ని అంశాలను వివరించి వాటిని సత్వరమే జిల్లా పోలీసు అధికారులకు తెలియచేయాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు.

# మెకార్థీయిజం వైపుగా..

ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వం స్వేచ్ఛగా భావాలను వ్యక్తం చేస్తున్నవారిని అణగదొక్కుతున్న తీరు చూస్తుంటే 1950 దశకంలో సెనేటర్ జోసెఫ్ మెకార్థీ నాయకత్వంలో ప్రజాస్వామ్యవాదులపై సాగిన వికృతమైన వేట గుర్తుకొస్తోంది. ఆ వేటలో ఒక తరానికి చెందిన మేథావులపై, కళాకారులపై కమ్యూనిస్టులన్న ముద్ర వేసి వారిని బలిపశువుల్ని చేశారు. అంతే కాదు. దాని ప్రభావం అమె రికా దేశపు సృజనాత్మక జీవితాన్ని దశాబ్దాలపాటు దెబ్బతీసింది. డేనియల్ హమ్మెట్, డాల్టన్ ట్రంబో, బెర్టోల్ట్ బ్రెక్ట్, చార్లీ చాప్లిన్ వంటి ప్రముఖ కళాకారులు, రచయితలు, లారెన్స్ క్లీన్, రిచర్డ్ గుడ్విన్, ఇ.హెచ్ నార్మన్, డేనియల్ థార్నర్, మోసెస్ ఫిన్లే, ఒవెన్ లాట్టిమోర్ వంటి విద్యేవేత్తలనే గాక, అణుబాంబును తయారు చేయడంకోసం అమెరికా తలపెట్టిన మాన్‌హటన్ ప్రాజెక్టుకు నాయ కత్వం వహించిన రాబర్ట్ ఒపెన్ హీమర్, జె.ఎం.కీన్స్‌తో కలిసి బ్రెట్టన్‌వుడ్ సంస్థలను స్థాపించడంలో ముఖ్య పాత్ర పోషించిన హారీ డెక్స్‌టర్ వైట్ వంటి వారిని సైతం మెకార్థీయిజం బలి తీసుకుంది. అమెరికాలో కమ్యూనిజం వ్యాప్తి కోసం సాగిన ప్రయత్నాలపై శోధించడానికి ఏర్పాటు చేసిన పలు కమిటీల ముందు వీరంతా హాజరై తమ సంజాయిషీలను ఇచ్చుకోవలసిన స్థితి ఏర్పడింది.

ఈ విధంగా నిరాధారమైన అనుమానాల ప్రాతిపదికన సాగిన వేధింపుల, అణచివేతల పర్యవసానంగా అమెరికా చాలా భారీగా కోల్పోయింది. మెకార్థీయిజం కారణంగా తూర్పు, ఆగేయ ఆసియా దేశాల మీద విశేష పరిజ్ఞానం ఉన్న మేథావులను అమెరికా కోల్పోయింది కనుకనే ఆ దేశం వియత్నాం యుద్ధంలో ఇరుక్కుని చేదు అనుభవాలను చవి చూడవలసి వచ్చిందని కొందరు విమర్శకులు భావించారు. ఆ మేథావులనే గనుక కాపాడుకుని వున్నట్లయితే అమెరికా వియత్నాం ఊబిలో కూరుకుపోయి వుండేదికాదని వారు అభిప్రాయపడ్డారు. అప్పటి మెకార్థీయిజంతో పోల్చి ప్రస్తుతం ట్రంప్ చేపడుతున్న వేధింపు చర్యలూ అదేమాదిరిగా ఉన్నాయని చాలామంది భావిస్తున్నారు. కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ బ్రూస్ హిగ్గిన్స్ ఈ అభిప్రాయాన్ని బలంగా వినిపిస్తున్నారు. కేవలం కొద్దిపాటి కేసుల్లో అరెస్టులు, స్వదేశాలకు తిప్పి పంపడాలు వంటివి జరిగినంత మాత్రాన ఏకంగా మెకార్థీయిజం తిరిగి వచ్చేసిందని భావించడం అతిగా చూడడమే అని మొదట అనిపించవచ్చు. పైగా ఇప్పటివరకూ ట్రంప్ ప్రభుత్వం తన దాడులకు అక్ష్యాలుగా అమెరికా పౌరులు కానివారిని మాత్రమే ఎంచుకుంది. కాని మెకార్థీయిజం అమలు జరిగిన కాలంలో విదేశీయులే కాకుండా, అమెరికన్ పౌరులు కూడా దాని దాడులకు గురయ్యారు.

అయితే, ఇలా సర్దిచెప్పుకున్నంత మాత్రాన అంతా బాగానే ఉందనుకోలేం. ప్రస్తుతానికి మహమ్మద్ ఖలీల్ కేసు ఒక్కటిగానే కనిపించవచ్చు. కాని అటువంటి కేసులు వేలాదిగా తలెత్తే పరిస్థితి ఉంది. మహమ్మద్ ఖలీల్ ఒక అమెరికన్ విద్యార్థి. అతడికి గ్రీన్‌కార్డు ఉంది. అమెరికన్ పౌరురాలిని అతడు వివాహం చేసుకున్నాడు. ఆమె ఎనిమిదో నెల గర్భంతో ఉంది. కాని ఖలీల్‌ని అరెస్టు చేశారు. అతడిని స్వదేశానికి తిప్పి పంపేయబోతున్నారు. గాజా భూభాగం మీద సాగిన జాతి హననాన్ని ఖండిస్తూ కొలంబియా విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రదర్శనకు నాయకత్వం వహించడమే ఖలీల్ చేసిన నేరం అని ఆరోపిస్తున్నారు. ఇలా మొదట గ్రీన్ కార్డులు ఉన్నవారిని లక్ష్యంగా చేసుకుని తిప్పి పంపేయడం పూర్తయిన తర్వాత నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్న అమెరికన్ పౌరుల వంతు వస్తుంది. ”విదేశీ ఉగ్రవాదాన్ని” సమర్థించినందుకు వారినీ శిక్షిస్తారు.





స్వేచ్ఛగా తమ భావాలను, నిరసనలను వ్యక్తం చేసినందుకు కొందరిపై వేధింపులకు, అణచివేతలకు పూనుకోవడం ఒకసారి మొదలయ్యాక ఆ అణచివేతలు ఏదో ఒక్క సెక్షన్ ప్రజానీకానికే పరిమితం అవుతాయని అనుకుని స్థిమితపడలేం. అందుచేత అమెరికాలో మెకార్థీయిజం తరహాలో అణచివేతలు, వేధింపులు మొదలయ్యాయని మనం భావించడంలో తప్పు లేదు.

వాస్తవానికి ప్రస్తుతం సాగుతున్న అనుమానితుల వేట ఆ నాడు సెనేటర్ జోసెఫ్ మెకార్థీ సాగించిన దానికన్నా ఎక్కువ దుర్మార్గంగా ఉంది. ఇప్పుడు ఖలీల్ కేసులో అమెరికన్ ప్రభుత్వం 1952లో చేసిన 'ఇమ్మిగ్రేషన్ అండ్ నేషనాలిటీ యాక్ట్' లోని క్లాజులను ఉపయోగించడానికి తయారైంది. 'అమెరికాలో నివసించే ఏ విదేశీయుడైనా చేపట్టే కార్యకలాపాల వలన అమెరికా విదేశాంగ విధానం మీద ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని అమెరికా హెూం శాఖ కార్యదర్శి భావిస్తే అటువంటి వ్యక్తిని వెంటనే అమెరికా నుండి వెనక్కి పంపేయవచ్చు' అని ఆ చట్టంలో ఉంది. దాని ప్రకారం ఏ విదేశీయుడైనా,

అతడికి లేదా ఆమెకు వీసా ఉన్నా, గ్రీన్ కార్డు ఉన్నా సరే అమెరికన్ ప్రభుత్వం అనుసరించే విదేశాంగ విధానాన్ని విమర్శించడానికి వీలు లేదు. ప్రస్తుతం ఖలీల్ కేసులో అతడు హమాస్ అనే 'ఉగ్రవాద' సంస్థతో సంబంధాలు కలిగివున్నట్టు ఆరోపిస్తున్నారు. అలా ఆరోపించడానికి వాళ్ళ వద్ద ఏ ఆధారాలూ లేవు. దానితోబాటు ఖలీల్ 'యూదు వ్యతిరేకత'ను ప్రదర్శిస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా యూదు వ్యతిరేకత వ్యక్తం అయితే దానిపై అమెరికా పోరాడేందుకు కంకణం కట్టుకుంది. ఇప్పుడు ఇజ్రాయిల్ గాజాలో సాగిస్తున్న దారుణ మారణ కాండను గనుక విమర్శిస్తేఅది 'యూదు వ్యతిరేకత'గా పరిగణించడం జరుగుతుంది. దానివల్ల అమెరికా విదేశాంగ విధానానికి ఇబ్బంది కలుగుతుంది. అందుకే ఖలీల్‌ను వెనక్కి పంపేయాలని నిర్ణయించారు.

ఖలీల్ మాదిరిగా ఎవరైనా అమెరికన్ పౌరుడు గనుక వ్యవహరిస్తే, ఇజ్రాయిల్–వ్యతిరేక ప్రదర్శనల్లో పాల్గొంటే, వాళ్ళు కూడా అమెరికా విదేశాంగ విధానానికి భంగకరంగా నడుచుకున్నట్టే అవుతుంది (అమెరికా విదేశాంగ విధానం అంటే ఇక్కడ ప్రపంచవ్యాప్తంగా అమెరికా సాగించే సామ్రాజ్యవాద పెత్తనం అని మనం గ్రహించాలి.). అప్పుడు అతడిని, అమెరికన్ పౌరుడు అయినప్పటికీ, నిర్బంధంలోకి తీసుకుంటారు.

అంటే, ఇప్పుడు కొనసాగుతున్న అనుమానితుల వేట ఆనాడు జోసెఫ్ మెకార్థీ సాగించిన వేట కన్నా చాలావిస్తృతంగా సాగుతోంది. ఈ వేట కేవలం కమ్యూనిస్టులకు మాత్రమే పరిమితం అయినది కాదు. అమెరికా విదేశాంగ విధానాన్ని విమర్శించడానికి సాహసించినవారు ఎవరైనా వారందరినీ వేటాడుతుంది. పశ్చిమాసియా ప్రాంతంలో ఇజ్రాయిల్ వలసదారులు సాగిస్తున్న దురాక్రమణ విధానాన్ని ప్రశ్నించేవారందరినీ లక్ష్యంగా చేసుకుంటుంది. మెకార్థీయిజం ప్రచ్ఛన్న యుద్ధం (కోల్డ్ వార్) కాలంలో ముందుకొచ్చింది. రెండవ ప్రపంచయుద్ధం అనంతరం సోవియట్ యూనియన్ ప్రతిష్ట ప్రపంచవ్యాప్తంగా పెరిగింది. సోషలిస్టు భావాలకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరిగింది. ఆ యుద్ధంలో సోవియట్ యూనియన్ చాలా నష్టపోయింది. తన దేశాన్ని మళ్ళీ పునర్నిర్మించుకోవాలన్నదే ప్రధాన లక్ష్యంగా అది పరిగణించింది. కాని సోవియట్ యూనియన్ ప్రతిష్టను దెబ్బ తీయడమే లక్ష్యంగా చేసుకున్న అమెరికన్ సామ్రాజ్యవాదం తీవ్ర స్థాయిలో దుష్ప్రచారానికి పూనుకుంది. సోవియట్ యూనియన్‌కు విస్తరణ కాంక్ష ఉందని, ఆ విస్తరణను అడ్డుకోవడమే తన లక్ష్యం అని ప్రచారం చేసింది. అంటే మెకార్థీయిజం అనేది ఒకానొక ప్రత్యేక పరిస్థితిలో సామ్రాజ్యవాదం అనుసరించిన వ్యూహంలో భాగంగా ముందుకొచ్చింది.

కాని ఇప్పుడు అమెరికా ఆధిపత్యాన్ని కాని,సామ్రాజ్యవాదాన్ని కాని ప్రత్యేకంగా ఏ దేశమూ, ఏ శక్తీ సవాలు చేయడం లేదు. అమెరికాయే ప్రపంచంలో పలు దేశాల ప్రభుత్వాల సార్వభౌమా ధికారాన్ని దెబ్బ తీసేందుకు దూకుడుగా వ్యవహరిస్తోంది. అనేక దేశాలు నయా ఉదారవాద విధానాల పర్యవసానంగా తలెత్తిన సంక్షోభంలో చిక్కుకున్నాయి. వాటికి ఆ సంక్షోభం నుంచి బైటపడే దారి తోచడం లేదు. వారిపై మోపబడ్డ ఆర్థిక దిగ్బంధనాల నుండి విమోచనకోరుకుంటున్నారు. ఈ పరిస్థితికి సామ్రాజ్యవాద దోపిడీ యే కారణం.

అయితే, ఆ దేశాలను సంక్షోభం నుండి బైటకు తేగల మార్గం ఏదీ సామ్రాజ్య వాదం దగ్గర లేదు. నయా ఉదారవాద విధానాల దివాళాకోరుతనానికి ఇది నిదర్శనం. దీనిని కప్పిపుచ్చుకోడానికి అమెరికా తన విమర్శకులందరి నోళ్ళూ మూయించడానికి తంటాలు పడుతోంది.

ట్రంప్ ప్రభుత్వం మెకార్థీయిజం కన్నా ఘోరంగా ఉండే విధానాలను చేపడుతోంది. ఇందుకు ఒక నిదర్శనం ట్రంప్ ప్రభుత్వం అక్కడి యూనివర్సిటీల మీద సాగిస్తున్న పెత్తనం. పూర్తిగా రాజ్యాంగ విరుద్ధంగా, యూనివర్సిటీల స్వయంప్రతిపత్తి మీద దాడికి పూనుకుంది. తమ ప్రభుత్వం చెప్పినట్టు నడుచుకోకపోతే కొలంబియా విశ్వవిద్యాలయానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన 450 మిలియన్ల డాలర్ల నిధులను నిలిపివేస్తామని బెదిరించింది. ఆ ఒత్తిడికి కొలంబియన్ యూనివర్సిటీ ఎట్టకేలకు తలొగ్గింది. ఈ విధంగా యూనివర్సిటీల అకడమిక్ కార్యకలాపాలను, వాతావరణాన్ని కేంద్ర ప్రభుత్వ వైఖరికి అనుకూలంగా తప్పనిసరిగా ఉండేలా చేయడం వలన అవన్నీ ప్రభుత్వ సంస్థలుగా మాత్రమే వ్యవహరించేలా దిగజారుతాయి. అక్కడ సృజనాత్మకతకు, విమర్శనాత్మక చర్చలకు ఇక తావు ఉండదు. ట్రంప్ విధానాలు ఈ కోణం నుండి చూసినప్పుడు మెకార్థీయిజం కన్నా మరో అడుగు ముందుకెళ్ళాయి.

ఇప్పుడు మనం చూస్తున్నది స్వేచ్ఛా భావనల మీద నయా ఉదారవాదం సాగిస్తున్న దాడిని. ఈ దాడి 1950ల నాటి మెకార్థీయిజం కన్నా విస్తృతమైనది. నయా ఫాసిస్టు శక్తుల పాలనలో లేని తక్కిన సామ్రాజ్యవాద వేశాలలో సైతం మనం భావ ప్రకటన మీద. విమర్శ మీద దాడులను చూస్తున్నాం.

యూరప్‌లోఇప్పుడురష్యా విస్తరణవాదం గురించి బాజాలు మోగించేస్తున్నారు. వాస్తవానికి విస్తరణకు పూనుకున్నది నాటో దేశాలు. రష్యా సరిహద్దుల మీద మోహరించినవి నాటో సైన్యాలు. లిథువానియా సరిహద్దుల్లో మోహరించినవి జర్మన్ సైన్యాలు. కాని రష్యా దురాక్రమణకు పూనుకుంటోందని ప్రచారం చేస్తున్నారు. ఇంకోపక్క ఈ యూరోపియన్ సామ్రాజ్యవాద వేశాలన్నీ గాజా మీద ఇజ్రాయిల్ సాగిస్తున్న దుర్మార్గాలను పూర్తి స్థాయిలో బలపరుస్తున్నాయి. ఇజ్రాయిల్‌ను విమర్శించేందుకు ఎవరైనా ముందుకొస్తే వారిని”యూదు వ్యతిరేకులు” అని ముద్ర వేసి అణచివేస్తున్నాయి. జర్మనీలో అధికారికంగానే గాజాలో జరుగుతున్న మారణకాండ గురించిన చర్చ ఏ సమావేశాల్లోనూ జరపరాదని నిషేధించారు. ఈ నయా ఉదారవాద సామ్రాజ్యవాద ప్రభుత్వాలన్నీ రాను రాను మరింత నియంతృత్వ రూపాన్ని సంతరించుకుంటున్నాయి. నయా ఫాసిస్టుల పాలనలో ఉన్న దేశాలలో భావప్రకటనా స్వేచ్ఛపై దాడి తీవ్రస్థాయిలోజరుగుతోంది.

అదే సమయంలో ఉదారవాదు లని చెప్పుకునే బూర్జువా ప్రభుత్వాలు ఉన్న చోటకూడా పరిస్థితి భిన్నంగా లేదు.ఆప్రభుత్వాలు తమ సైనిక వ్యయాన్ని పెంచుకుపో తున్నాయి. తన ప్రభుత్వం సైనిక వ్యయాన్ని పెంచుకోడానికి వీలుగా బడ్జెట్‌లో ద్రవ్యలోటుపై ఉన్న పరిమితిని ఎత్తివేస్తూజర్మనీ ఇటీవల చట్టం చేసింది. ఫ్రాన్స్, బ్రిటన్ కూడా తమ సైనిక వ్యయాలను పెంచుకు పోతున్నారు.ప్రపంచాన్ని అణచి వేయడానికి సైనికవ్యయాన్ని పెంచు కుపోయే ధోరణి సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో వ్యక్తం కావడం రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత కాలంలో ఎన్నడూ లేదు. ఇది ప్రపంచ ప్రజలందరికీ పెను ముప్పుగా పరిణమించగలదు.

## ఒక్క శాతం మంది వద్ద 1 మిలియన్ డాలర్లు...!

న్యూఢిల్లీ: భారతదేశంలో సగం మంది ప్రజల వద్ద రూ.3.5 లక్షలు కూడా లేవు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే 90 శాతం మంది ఒక్క నెల జీతం రాకపోతే వారు ఉండలేరని చెన్నైకి చెందిన ఫైనాన్షియల్ ప్లానర్ డి ముత్తుకృష్ణన్ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వైపు చూస్తున్న సమయంలో ప్రపంచంలో ఈ సమస్య తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. ముత్తుకృష్ణన్ వరుస పోస్ట్‌లలో కఠినమైన వాస్తవాలను బహిర్గతం చేశాడు. సంపద కొందరి వద్దే ఉండటం, సాంకేతిక, ఆర్థిక పలు ఇతర కారణాలతో భవిష్యత్తు మరింత దారుణంగా ఉండబోతోందని తన పోస్టులలో రాసుకొచ్చారు. ప్రపంచంలోని అత్యంత ధనిక దేశాలలో కూడా ఇలాంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయని తెలిపారు.

ధనిక దేశాలు ఉన్నప్పటికీ చాలా తక్కువ మంది ధనవంతులు ఉన్నారు. ప్రపంచంలో వయోజనుల జనాభాలో కేవలం 1 శాతం మంది మాత్రమే వి1 మిలియన్ (8.6కోట్లు రూపాయలు) కంటే ఎక్కువ నగదు కలిగి ఉన్నారని తెలిపారు. ప్రపంచ జనాభాలో కేవలం 10శాతం మంది మాత్రమే జీతం అంతగా ఆధారపడి ఉండటం లేదు. మిగతా 90 శాతం మంది ఒక్కనెల జీతం రాకున్నా వాళ్లు ఆ నెల గడపలేరని పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. టెక్నాలజీతో భవిష్యత్తులో సమస్యలు తప్పవని, ఏఐ, ఆటోమేషన్, రోబోల వినియోగంతో ప్రపంచం ముందు మరిన్ని సవాళ్లు ఉత్పన్నం అవుతాయని ముత్తుకృష్ణన్ అభిప్రాయపడ్డారు.స్విట్జర్లాండ్ విషయానికొస్తే అక్కడ కేవలం ఒక శాతం మంది వద్దే దేశ సంపదలో 43 శాతం వాటా కలిగి ఉన్నారు. టాప్ 7 శాతం మంది వద్ద దేశ సంపదలో 70 శాతానికి మించి కలిగి ఉన్నారు. అసమానత అనేది ప్రతిచోటా ఉంటుంది. అయితే సగటు సంపద పరంగా చూస్తే ప్రపంచంలోనే అత్యంత ధనిక దేశంగా స్విట్జర్లాండ్ ఉంది. ఆ దేశంలో ప్రతి వయోజనుడు? పేరిట సగటున వి685,000 (సుమా రు ?6 కోట్లు) ఆస్తి కలిగి ఉన్నారని ముత్తుకృష్ణన్ వెల్లడించారు.


సగటు సంపద విషయానికొస్తే స్విట్జర్లాండ్ లో సగం మంది వద్దవి167,000 (1.4 కోట్లు) కంటే తక్కువ నగదు ఉంది. ప్రపం చంలో అందరు వ్యక్తుల సగటు సంపద వి8,654 డాలర్లు కాగా, ప్రపంచంలోని సగం మంది వద్ద 7.5 లక్షల కంటే తక్కువ నగదు కలిగి ఉన్నారు. భారత్‌లో సగటు సంపద దాదాపు వి4,000 డాలర్లు కాగా సగం మంది ప్రజలు వద్ద 3.5 లక్షల కంటే తక్కువ మొత్తాన్ని కలిగి ఉన్నారు.యూబీఎస్ గ్లోబల్ వెల్త్ రిపోర్ట్ 2024ను ప్రస్తావించిన ముత్తుకృష్ణన్ ప్రపంచ సంపద పంపిణీ అనేది చాలా మంది అంతకంటే తక్కువే ఉందని స్పష్టం చేశారు. అమెరికా, స్విట్జర్లాండ్ లాంటి దేశాలు అధిక సగటు సంపదను కలిగి ఉన్నా, సూక్ష్మంగా పరిశీలిస్తే చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. ఉదాహరణకు అమెరికాను తీసుకుంటే సగటు సంపన్న దేశాలలో నాల్గవ స్థానంలో ఉండగా.. వ్యక్తుల వద్ద సగటు సంపద సూచీలో 14వ స్థానానికి పడిపోయింది.

## రహదారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పెషల్ ఫోకస్



మెదక్:తెలంగాణలో రహదారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పెషల్ ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే ఉన్న రహదారులను విస్తరించేందుకు చర్యలు చేపట్టారు. కొత్తగా రోడ్ల నిర్మాణం కూడా చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రాలను కలుపుతూ డబులు రోడ్లు నిర్మిస్తామని రేవంత్ సర్కార్ వెల్లడించింది.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్తగా డబుల్ రోడ్డు నిర్మాణానికిసర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.బీఆర్ఎస్ ఎమ్మెల్యే రిక్వెస్ట్‌కు స్పందించిన సీఎం రేవంత్ వెంటనే నిధులు కూడా మంజురూ చేశారు.దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుబ్బాకలో యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేయాలని రిక్వెస్ట్ చేశారు.ఎమ్మెల్యే విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన రేవంత్‌రెడ్డి.. అక్కడ వర్సిటీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. స్థలపరిశీలనకు దుబ్బాక వెళ్లాలని సీఎంవో అధికారులను ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా హబ్సీపూర్–లచ్చపేట్ మధ్య ఎప్పట్నుంచో డబుల్ రోడ్డు నిర్మించాలనే ప్రతిపాదన ఉంది. దీనిపై కూడా సీఎంతో చర్చించారు. అక్కడ డబుల్ రోడ్డునిర్మాణం చేపడితే చాలా పల్లెలలకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందని ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి సీఎం దృష్టికి తీసుకొచ్చారు.సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి డబుల్ రోడ్డు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు రూ.35 కోట్లు నిధులు మంజూరు చేశారు.హామ్ మోడల్‌లో ఆ రోడ్డును అభివృద్ధి చేస్తామని అధికారులు తెలిపారు. తాము అడిగిన వెంటనే స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డికి దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.కాగా,గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులను హామ్ విధానం లో నిర్మిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇటీవల అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు.

ఆ రహదారులకు ట్యాక్స్ వసూలు చేయబో మని అన్నారు. కాంట్రాక్ట ర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి మండలం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు వేయనున్నట్లు చెప్పారు. రహదారుల ద్వారానే అభివృద్ధి జరుగుతుందని.. రోడ్ల విస్తరణపై తమ ప్రభుత్వ స్పెషల్ ఫోకస్ పెట్టిందని వెల్లడించారు.





## నీటిని వృధా చేయకండి..

హాయ్ ఫ్రెండ్స్, నా పేరు జాహ్నవి శ్రీ. నీటి ఆవశ్యకత గురించి నీరే మాట్లాడితే ఎలా ఉంటుందో ఓ చిన్న ప్రయత్నం చేశాను. చూడండి. నా ప్రియమైన మానవులకు నమస్కారం..నేనే నీరు.. అనేక చెరువులు, నదులు, సముద్రం మొదలైనవి నా వల్ల నిండిపోతాయి. ప్రతిసారీ నేను జీవులకు ప్రాణధార కావాలని ఆశిస్తుంటాను. కానీ ఇప్పుడు, మానవులు నన్ను నిరాశాజనకంగా, మురికిగా, దు:ఖంగా మారుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో నాకు తెలియడం లేదు? నాకు అర్థం కాని విషయమేమంటే..

నేను మీకు ప్రాణం ఇస్తున్నప్పుడు, మీరు నన్ను గౌరవించాలి, కృతజ్ఞతతో గౌరవంగా మెలగాలి. ఇంకా మీరందరూ నన్ను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి. ఎందుకంటే మీరందరూ నాపై ఆధారపడి ఉన్నారు. కానీ దానికి బదులు, మీరందరూ నాలో అనేక రసాయనాలు, ప్లాస్టిక్ వస్తువులను కలిపేస్తున్నారు. నేను మీ కోసం బయలు దేరుతుంటే, మీరు నన్ను నాశనం చేస్తున్నారు. నాకు ఎటువంటి విలువను ఇవ్వడం లేదు.


నేను మీతో లేకుంటే ఏమి జరుగుతుందో ఒకసారి ఆలోచించండి? మొత్తం ప్రపంచంలోని మానవులు సమస్యలను ఎదుర్కోవాలి. కాబట్టి, నా ప్రియమైన మానవులారా, నీటిని వృధా చేయకండి, ఇప్పటికైనా మేల్కొనండి.. అలాకాక పాత పద్ధతినే ఇంకా కొనసాగిస్తే.. ఈ ప్రపంచం నీరు లేక నాశనమైపోతుంది. ఇకనైనా జాగ్రత్తపడండి. నీటిని వృధా చేయకండి.

# ఏ వైపు మంచిది..?



చక్కటి ఆరోగ్యానికి చిక్కటి నిద్ర ఎంతో అవసరం. లేకుంటే.. అనారోగ్యాల పాలవ్వడం ఖాయం! ఈ విషయంలో నిద్ర ఒక్కటే కాదు.. నిద్రపోయే భంగిమ కూడా ఎంతో కీలకం. అందులోనూ ఎడమవైపు తిరిగి పడుకుంటే.. ఎంతో ప్రయోజనకరం. రకరకాల మనుషులు.. రకరకాలు గా నిద్రిస్తుంటారు. కొందరు వెల్లకిలా పడుకుంటే.. మరికొందరు బోర్లా పడుకుంటారు. కొందరు కుడివైపు వాలితే.. ఇంకొందరు ఎడమవైపునకు ఒరుగుతుంటారు. వీటన్నిట్లోకి.. ఎడమవైపు తిరిగి పడుకోవడమే ఆరోగ్యానికి ఎంతో మేలని అంటున్నారు నిపుణులు. ఇలా పడుకోవడం వల్ల భవిష్యత్తులోనూ ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని చెబుతున్నారు. ఎడమవైపు తిరిగి పడుకోవడం గుండెకు ఎంతో మేలుచే స్తుంది. గుండె ఎడమ వైపునే ఉంటుంది కాబట్టి, అదే దిశలో పడుకుంటే గురుత్వాకర్షణ వల్ల ఎలాంటి ఇబ్బందుల్లేకుండా గుండెకు రక్త సరఫరా అవుతుంది. ఫలితంగా గుండెపై ఒత్తిడి తగ్గిపోతుంది. గురక సమస్య తగ్గాలంటే.. ఎడమవైపు తిరిగి పడుకోండి. శ్వాస తీసుకోవడం కూడా సులభం అవుతుంది. ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. తిన్న ఆహారం జీర్ణం కాగా, మిగిలిన వ్యర్థాలు, టాక్సిన్లన్నీ పేగుల్లోనే ఉండిపోతాయి. కుడివైపు కన్నా ఎడమవైపు తిరిగి పడుకున్నప్పుడే.. అవన్నీ సులభంగా కిందికి వెళ్లిపోతాయి. ఇక ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల.. వీపు,నడుము, వెన్నెముకపై ఒత్తిడి తగ్గుతుంది. మంచి నిద్ర పడుతుంది. ముఖ్యంగా.. గర్భిణులు ఇలా పడుకోవడం వల్ల పిండానికి రక్త ప్రసరణ మెరుగవుతుం ది. ఆరోగ్యానికి ఎంత మంచిదైనా.. ఎప్పుడూ ఒకే వైపు తిరిగి పడుకోలేం. అందుకే కాసేపు కుడివైపు, వెల్లకిలా పడుకున్నా.. వీలైనంత ఎక్కువ సమయం ఎడమ వైపు తిరిగి పడుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# చిక్కుల్లో చిన్నారి కళ్లు



ఇప్పటి తరం పిల్లలకు కళ్లద్దాలు త్వరగా వచ్చేస్తున్నాయి. వయసు పెరిగే కొద్దీ అద్దాల వాడకం సహజమే. కానీ, చిన్నతనంలోనే మందపాటి అద్దాలు వాడాల్సి రావడం ఆలోచించాల్సిన విషయం. ఈ పరిస్థితికి ఎన్నో కారణాలు కనిపిస్తాయి.

స్క్రీన్లకు అతుక్కుపోవడం: ఇప్పటి పిల్లలు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, టీవీలకు తమ కళ్లు అప్పగించేస్తున్నారు. వీటి తెరల నుంచి వచ్చే నీలపు కాంతి కళ్లను దెబ్బతీస్తుంది. కంటిచూపును తగ్గిస్తుంది.

ఆటలు లేని జీవితం: ఆరు బయట ఆడుకోవడం వల్ల సహజ కాంతి అందేది. అది కళ్లను ఆరోగ్యంగా ఉంచేది. ఈ తరం పిల్లలేమో ఇంటి గోడలకే పరిమితమై పోతున్నారు. దీంతో కళ్ల కండరాలు బలహీనపడి పోతున్నాయి. చెడు తిళ్లు:కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే ఎ,సి, ఇ విటమిన్లు తప్పనిసరి. ఆకుకూరలు, క్యారెట్, టమాటా, నారింజతోపాటు రకరకాల గింజలు కళ్లకు మంచి చేస్తాయి. ఇప్పటి పిల్లలు జంక్‌ఫుడ్ వెంట పరిగెడుతున్నారు. కంటిచూపు తగ్గడానికి పోషకాహారం తినకపోవడమూ ఓ కారణమే.

చదవడంలో ఇబ్బందులు: తక్కువ కాంతిలో, సరిగ్గా కూర్చోకుండా, పుస్తకాలను కళ్లకు బాగా దగ్గరగా పెట్టుకుని చదవడం లాంటి పొరపాట్లు కూడా కళ్ల ఆరోగ్యం మీద దుష్ప్రభావం చూపుతున్నాయి.

పరిష్కారాలివి: పిల్లలను స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లకు దూరంగా ఉంచాలి. తప్పనిసరిగా స్క్రీన్ చూడాల్సి వస్తే 20 20 20 నియమాన్ని పాటించాలి. అంటే ప్రతి 20 నిమిషాలకోసారి 20 అడుగుల దూరాన్ని ఓ 20 సెకండ్లపాటు చూడాలి. పిల్లలను ఆరుబయట ఆడుకోనివ్వాలి. సహజ కాంతిలో గడిపితే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

# ట్రెడిషనల్ వేర్‌లో 'అందాల రాక్షసి'




సొట్టబుగ్గల చిన్నదిలావణ్య త్రిపాఠి గురించి స్పెషల్‌గా చెప్పనక్కర్లేదు. 'అందాల రాక్షసి' సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి.. కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో ప్రిన్స్ వరుణ్ తేజ్‌తో పీకల్లోతు ప్రేమలోపడ్డది. అలా కొన్నాళ్లు సీక్రెట్‌గా లవ్ చేసుకున్న ఈ జంట గతేడాది పెళ్లి కూడా చేసుకున్నారు. ప్రస్తుతం లావణ్య 'సతీ లీలావతి' అనే మూవీలో నటిస్తోంది. మలయాళ నటుడు దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నెం.1 చిత్రంగా ఈ మూవీ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకి తాతినేని సత్య దర్శకత్వం వహిస్తుండగా.. నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియా లో యాక్టీవ్‌గా ఉంటూ తన భర్తతో వేకేషన్స్‌కి వెళ్లి ఎంజాయ్ చేసిన ఫొటోలతో పాటు తన సినిమాకు సంబంధించిన అప్డేట్ ఇస్తూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. నిన్న ఉగాది స్పెషల్‌గా ఈ బ్యూటీ అచ్చతెలుగు ఆడపిల్లలా చీర కట్టుకుని, నగలు పెట్టుకుని, నుదుటున పెట్టు పెట్టుకుని దర్శనమిచ్చింది.ఇక ఆ ఫొటోలకు ఎల్లో కలర్ హార్ట్ సింబల్ జోడించింది. దీంతో ఈ పిక్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు ఇప్పుడు అచ్చతెలుగింటి కోడలిలా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఇంకెందుకు ఆలస్యం ఈ భామ పోస్ట్ పై మీరు ఓ లుక్ వేసేయండి. కాగా మెగా ఫ్యామిలీ తెలుగు వారు అన్న సంగతి తెలిసిందే.

# నారి నారి నడుమ సరాగాలు



హీరో శర్వానంద్ నటిస్తున్న రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటైర్టైనర్ 'నారి నారి నడుమ మురారి'. సంయుక్త మీనన్, సాక్షి విద్య కథానాయికలు. రామ్ అబ్బరాజు దర్శకుడు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మాతలు. సినిమా షూటింగ్ దాదాపు పూర్తికావచ్చింది. ఈ సందర్భంగా మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్ట నున్నారు. ఏప్రిల్ 7న 'దర్శనమే..' అంటూ సాగే ఈ సినిమాలోని తొలిపాటను విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన సాంగ్ పోస్టర్‌లో శర్వానంద్, సంయుక్త రొమాంటిక్ మోడ్‌లో బైక్ రైడ్‌ని ఆస్వాదిస్తూ కనిపిస్తున్నారు. ఈ చిత్రానికి కథ: భాను భోగవరపు, మా టలు: నందు సవిరిగాన, కెమెరా జ్ఞానశేఖర్ వి.ఎస్, యువరాజ్, సంగీతం: విశాల్ చంద్రశేఖర్, సహనిర్మాత: అజయ్ సుంకర, నిర్మాణం: ఏకె ఎంటైర్టైన్మెంట్స్, అడ్వంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై.లిమిటెడ్.



# బేబీ బిజీ బిజీ..

'బేబీ'.. అనగానే ముందు గుర్తొచ్చే రూపం వైష్ణవి చైతన్య. ఆ ఒక్క సినిమాతో రెండు తెలుగురాష్ట్రాల యువతనీ తనవైపు తిప్పుకున్నది ఈ అచ్చతెలుగందం. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకునే తత్వం కాదు వైష్ణవి చైతన్యది. 'బేబీ' తర్వాత సినిమాలు క్యూ కట్టినా.. ఆచితూచి అడుగులు వేస్తూ.. నచ్చిన పాత్రలనే ఎంచుకుంటూ ఓ ప్లాన్ ప్రకారం ముందుకెళ్తున్నది ఈ అందాలభామ. సిద్ధు జొన్నలగడ్డకు జోడీగా ఆమె నటించిన 'జాక్' సినిమా ఏప్రిల్ 10న విడుదల కానుంది. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఆమె ద్విపాత్రాభినయం చేయస్తున్నట్టు సమాచారం. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక హీరోయిన్‌కి ద్విపాత్రాభినయం చేసే అవకాశం రావడం అరుదే. ఆ అరుదైన ఛాన్స్‌ని వైష్ణవి కొట్టేసింది. ఈ సినిమా తర్వాత సూపర్‌హిట్ వెబ్‌సిరీస్ '90%o% ఏ మిడిల్‌క్లాస్ బయోపిక్' సీక్వెల్‌గా రూపొందుతున్న సినిమాలో ఆనంద్ దేవరకొండకు జోడీగా వైష్ణవి నటించనున్నది. సితార ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.

# ఒక్క పోస్టర్ తో ఎక్కడికో తీసుకెళ్లిన 'పెద్ది'





గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా రూపొందుతోన్న భారీ బడ్జెట్ మూవీ 'పెద్ది'. ఉప్పెన చిత్రంతో బ్లాక్ బస్టర్ సక్సెస్‌ను సొంతం చేసుకున్న దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో 'పెద్ది' వంటి భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీని ఎ వరూ ఊహించని రీతిలో అన్‌కాంప్రమైజ్డ్‌గా వృద్ధి సినమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. తాజాగా ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని, అంచనాలను మరో మెట్టుకు తీసుకెళ్లేలా పెద్ది సినిమా నుంచి గ్లింప్స్‌ను విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ అనౌన్స్‌మె ంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో క్రీడా మైదానంలోకి డైనమిక్‌గా దూకుతోన్న రామ్ చరణ్‌ను చూడొచ్చు. ఈ పోస్టర్‌తో గ్లింప్స్ ఎలాఉండబోతుందోనని అందరిలో ఆసక్తి మరింత పెరిగింది. 'పెద్ది' చిత్రంలో రామ్‌చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరో యిన్‌గా నటిస్తుంది. కన్నడ సూపర్‌స్టార్ కరుణడ చక్రవర్తి శివ రాజ్‌కుమార్, వెర్సటైల్ యాక్టర్ జగపతిబాబు, బాలీవుడ్ విలక్షణ నటుడు దివ్యేందుశర్మ కీలక పాత్రలోనటిస్తున్నారు. అలాగేఈ చిత్రాని కి ఆస్కార్ అవార్డు గ్రహీత స్వరకర్త ఎఆర్ రెహమాన్ స్వరాలు సమ కూరుస్తున్నారు. ఆర్. రత్నవేలు ఐఎస్‌సి అద్భుతమైన విజువల్స్ ను అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా, నవీన్ నూలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ సినిమా నుంచి మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్స్‌ను అందిస్తామని మేకర్స్ పేర్కొన్నారు.

## కుర్ర హృదయాలు

# దోచుకుంటున్న జాన్వీ

సినిమాల సంగతి ఎలా ఉన్నా కూడా తన అందచందాలతో కుర్ర హృదయాలు దోచుకుంది జాన్వీ కపూర్. శ్రీదేవి తనయగా ఇండస్ట్రీకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ ఆనతి కాలంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. ఇప్పుడు జాన్వీ కపూర్ పేరు చెబితే టాలీవుడ్, బాలీవుడ్‌లోను కుర్రాళ్లకి కంటిపై కునుకు ఉండదు. అంతలా తన అందాలతో మంత్ర ముగ్ధులని చేసింది. సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వక ముందు నుంచే ఈ అమ్మడు క్రేజ్ దక్కించుకుంది. జాన్వీని స్టార్ హీరోయిన్‌గా చూడాలని శ్రీదేవి ఎన్నో కలలు కంది. కాని ఆ కోరిక తీరకుండానే కన్నుమూసింది. జాన్వీ కపూర్ హిందీలో 2018లో వచ్చిన 'ధడక్' సినిమా ద్వారా హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత చాలా సినిమాల్లో నటించినప్పటికీ ఏ చిత్రం కూడా పెద్ద హిట్ కాలేదు. అయినప్పటికీ ఆమె క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. టాలీవుడ్‌కి దేవర సినిమాతో ఎంట్రీ ఇచ్చింది జాన్వీ. ఈ సినిమా హిట్ కావడంతో టాలీవుడ్‌లో క్రేజ్ పీక్స్‌కి వెళ్లింది. ఇప్పుడు రామ్ చరణ్- బుచ్చిబాబు సినిమాలో కథానాయికగా నటిస్తుంది. అయితే తన అందాలతో అందరిని అట్రాక్ట్ చేయడంలో జాన్వీ కపూర్ ముందు ఉంటుంది. తాజాగా లాక్మే ఫ్యాషన్ వీక్ 2025 లో జాన్వీ అందరి కళ్లు తనపైన ఉండేలా చూసుకుంది.

అద్భుతమైన కాస్ట్యూమ్స్ లో జాన్వీ షో స్టాపర్ గా నిలిచింది. ర్యాంప్ పై అదిరిపోయే క్యాట్ వాక్ తో దూసుకొచ్చిన జాన్వీ వెంటపడి మరీ ఫోటోగ్రాఫర్లు పిచ్చెక్కి ఫోటోలు తీసారు.ప్రొఫెషనల్ మోడల్స్ కు తీసిపోని రీతిలో ర్యాంప్ వాక్ చేసిన జాన్వీ ట్రెండీ అవుట్ ఫిట్‌లో జిగేల్ అనిపించింది. ర్యాంప్‌పై జాన్వీ సోయగాలు నెట్టింట కుర్రకారును గిలిగిం తలు పెడుతున్నాయి. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే జాన్వీ కపూర్.. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫోటోలను అభిమానుల కోసం షేర్ చేస్తూ అందరి దృష్టి తనపై ఉండేలా చూసుకుంటుంది.



# ఎంఎస్ఆర్ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం.1 సినిమా ప్రారంభం

ప్రముఖ దర్శకుడు మల్లిడి వశిష్ట సోదరుడు మల్లిడి కఅష్ణ దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. ఎంఎస్ఆర్ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్. 1గా కుశాల్ రాజును హీరోగా పరిచయం చేస్తూ స్కైఫై డ్రామాను తెరకెక్కించబోతున్నారు. డా. లతా రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం అన్నపూర్ణ స్టూడియోలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.

ఈ కార్యక్రమంలో స్టార్ డైరెక్టర్స్ వీవీ వినాయక్, మల్లిడి వశిష్ట, ఎస్వీ కఅష్ణారెడ్డితో పాటు నిర్మాతలు అచ్చిరెడ్డి, బెల్లంకొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఎస్వీ కృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి స్క్రిప్ట్‌ను అందజేయగా, వీవీ వినాయక్ ఫస్ట్ షాట్‌కు క్లాప్ కొట్టారు. మల్లిడి వశిష్ఠ ఫస్ట్ షాట్ డైరెక్టర్ చేశారు. ఎన్నో హిట్ చిత్రాలకు సంగీతం అందించిన శ్రీచరణ్ పాకాల ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. పూజా కార్యక్రమంలో దర్శకుడు మల్లిడి కఅష్ణ మాట్లాడుతూ.." 2012లో నాజర్నీ మొదలైంది. ఎన్నోమలుపులు తిరిగి మీ ముందుకు డైరెక్టర్‌గా వచ్చాను. లత గారికి నేను ఫస్ట్ థ్యాంక్స్ చెప్పాలి. అలాంటి మంచి నిర్మాత దొరకాలంటే అదృష్టం ఉండాలి. ఇదొక స్కైఫై డ్రామా మూవీ. ఓటీటీల యుగంలో ఇలాంటి కథను ఎంచుకోవాలంటే ధైర్యం ఉండాలి. రాబోయే ఈవెంట్స్‌లో మరిన్ని వివరాలు వెల్లడిస్తా." అని చెప్పారు.సీనియర్ నటుడు పఅథ్వీరాజ్ మాట్లాడుతూ.."పెళ్లి సినిమా తర్వాత నేను చేసిన కొన్ని సినిమాలకు ఇలాంటి భారీ ఓపెనింగ్స్ జరిగాయి.

మళ్లీ ఇప్పుడు ఇంత భారీ స్థాయిలో గ్రాండ్ ఓపెనింగ్ జరగడం సంతోషంగా ఉంది. ఈ సినిమా కోసమే నా హెయిర్ స్టైల్ మార్చాను. ఇందులో నాది పాజిటివ్ క్యారెక్టర్. డైరెక్టర్ వచ్చి కథ చెప్పినప్పుడు చాలా ఎగ్జయిట్ అయ్యాను. యానిమల్ మూవీ తర్వాత నా సెకెండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ అయింది. ప్రస్తుతం నేను 19 సినిమాలు చేస్తున్నా. అందులో ఇది ఒక బెస్ట్ ప్రాజెక్ట్ అని చెప్పొచ్చు.

డైరెక్టర్ కఅష్ణ వెరీ టాలెంటెడ్ పర్సన్. మొన్న జరిగిన ఫొటో షఉట్‌తో నాకు ఆ విషయం అర్థమైంది. ఈ సినిమా చాలా పెద్ద హిట్ అవుతుంది." అని చెప్పారు.హీరో కుశాల్ రాజు మాట్లాడుతూ.."నా దర్శకుడు కృష్ణకు నేను థ్యాంక్స్ చెప్పాలి. నన్ను హీరోగా పరిచయం చేయడం కోసం మా అమ్మ లతగారు చాలా కేర్ తీసుకున్నారు. వీవీ వినాయక్ గారికి, బెల్లంకొండ శ్రీనివాస్ గారికి, మా టీమ్ మొత్తానికి బిగ్ థ్యాంక్స్." అని అన్నారు.

# రీఎంట్రీ బాలయ్య సినిమాతోనే?



ఎన్టీఆర్ బయోపిక్స్ కథానాయకుడు, మహానాయకుడు సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు చేరవయ్యారు బాలీవుడ్ నటి విద్యాబాలన్. ఆ చిత్రాల్లో ఆమె ఎన్టీఆర్ సతీమణి బసవతారం పాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత మళ్లీ తెలుగు తెరపై విద్యాబాలన్ కనిపించలేదు. అయితే.. మళ్లీ ఆమె టాలీవుడ్‌లోకి రీఎంట్రీ ఇస్తున్నారనేది లేటెస్ట్ న్యూస్. అది కూడా బాలయ్య సినిమాతోనేనట. ప్రస్తుతం బ్లాక్‌బస్టర్ 'అఖండ' సీక్వెల్ 'అఖండ – తాండవం' షూటింగ్‌లో బాలయ్య బిజీగా ఉన్న విషయం తెలిసిందే. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రంలో విద్యాబాలన్ ఓ కీలక పాత్ర పోషించనున్నారట. ఇందులో కథ రీత్యా ఓ పవర్‌ఫుల్ పొలిటికల్ లీడర్ పాత్ర ఉందట. ఆ పాత్రకోసం విద్యాబాలన్‌ని బోయపాటి సంప్రదించారనీ, కథ, పాత్ర విన్న తర్వాత ఆమె చేయడానికి అంగీకరించారని సమాచారం. స్టార్‌హీరోయిన్ విద్యాబాలన్‌తో ఆ పాత్ర చేయిస్తున్నారంటే.. కచితంగా కథలో కీలకమైన పాత్రే అయ్యుంటుదని ప్రేక్షకులు భావిస్తున్నారు. ఇప్పటికే ఇందులో సంజయ్‌దత్ కీలక పాత్ర పోషిస్తున్నట్టు వార్తలొస్తున్నాయి. ఇప్పుడు విద్యాబాలన్ కూడా తోడవ్వడంతో.. 'అఖండ–తాండవం' చిత్రానికి బాలీవుడ్‌లోనూ క్రేజ్ ఏర్పడటం ఖాయం అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215